01 page 27_01 page 27.qxd 26-05-2026 PM 10:47 Page 1

# శ్రీ ముత్యాలమ్మవ్వ దేవర మహోత్సవం.. చూడతరమా..!

- అంగరంగ వైభవంగా శ్రీ ముత్యాలమ్మవ్వ దేవర మహోత్సవం...
- దేశం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన భక్త జనం
- పూజలు చేసి మొక్కులు తీర్చుకున్న భక్తాదులు



**మద్దికెర, మే 26, ప్రభాతవార్త;** గుంతకల్ జి.కొట్టాల గ్రామంలో మంగళవారం శ్రీశ్రీశ్రీ ముత్యాలపల్లి ముత్యాలమ్మవ్వ వారి వార్షిక దేవర మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో దేశం నలుమూలల నుంచి భక్తాదులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రధాన పూజారి ముత్యాల గంగరాజుస్వామి ఇంటి వద్ద నుంచి అమ్మవారి విగ్రహాలను వారి కుటుంబ సభ్యులు ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఊరేగింపు సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. అడుగడుగునా అమ్మవారి భక్తుడు, ఆలయ ప్రధాన పూజారి అయిన శ్రీ ముత్యాల గంగరాజుస్వామిపై భక్తులు పసుపు కూడిన నీటితో జలాభిషేకం చేశారు. ఆంధ్ర నుంచే గాక కరా ్ణటక, తమిళనాడు, మహారాష్ట్ర, హైదరాబాద్, పశ్చిమబెంగాల్ వంటి రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూలతో సుందరంగా అలంకరించారు. ఆలయం వద్ద వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



కర్నూలు | నంద్యాల
వార్త
27 మే 2026 బుధవారం పేజీలు 4

# అధికారులపై.. పార్టీ నేతల.. అజమాయిషి..!

- మంత్రులతో కలిసి అధికారులతో సమీక్షిస్తున్న పార్టీ నేతలు
- ప్రోటోకాల్ పాటించడంపై విమర్శలు
- మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష సమావేశంలో టిడిపి నేతలు
- మంత్రి నిమ్మల కార్యక్రమంలోనూ అదే తంతు
- ప్రతిపక్షాల బహిరంగ విమర్శలు

2లో

**కర్నూలు, ప్రభాతవార్త :**

ఫైల్ ఫోటో..




ప్రభుత్వ కార్యక్రమం.. అందులో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ కార్యాలయంలో.. అది కూడా డిపార్ట్మెంట్ వారి సమీక్ష.. టార్గెట్లు, పనితీరుపై పర్యవేక్షణ.. అందులో అధికారులు, సంబంధిత మంత్రులు ఉండాలి. కానీ ఇక్కడ అధికార పార్టీ నేతలు సైతం డిపార్ట్మెంటల్ సమీక్ష సమావేశంలో పాల్గొంటున్నారు. మరి ఆ సమీక్షలో మంత్రులు ప్రశ్నించారా.. పార్టీ నేతలు ప్రశ్నించారా.. నాయకులు సమీక్షిస్తుంటే అధికారుల అవసరమా అని విమర్శలు కూడా వస్తున్నాయి.. ప్రోటోకాల్ నిబంధనలు ఏమయ్యాయి.. అధికారంలో ఏ పార్టీ ఉన్నా.. పార్టీ సమావేశాలకు, ప్రభుత్వ సమావేశాలకు తేడా ఉంటుంది. అందుకే ప్రోటోకాల్ నిబంధనలు ఉన్నాయి. అయితే కర్నూలు జిల్లాలో ప్రోటోకాల్ నిబంధనలు కూడా అమలు కావడం లేదు. ఈ మధ్యకాలంలో జిల్లాకు వచ్చిన మంత్రుల కార్యక్రమాల్లో టిడిపి నేతలు పాల్గొనడం చర్చనీయాంశం అయింది. ఇదేనా ప్రభుత్వ పనితీరు అంటూ ప్రతిపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి.

ఫైల్ ఫోటో..






2లో

## రెసిడెన్షియల్ పర్మిట్‌తో..
# మెగా హాస్పిటల్.. దందా..!

: అక్రమ ఫ్లోర్లపై బుల్డోజర్ అంటూ హడావిడి.. చివరికి సైడ్ వాల్స్‌కే పరిమితం..?
: మున్సిపల్ అధికారుల చర్యలపై పట్టణంలో అనుమానాల మబ్బులు
: కూటమి ప్రభుత్వానికి ఇది నిజమైన అగ్ని పరీక్షేనంటున్న పట్టణ ప్రజలు

**నంద్యాల మే 26 ప్రభాతవార్త ప్రతినిధి :** నంద్యాల పట్టణంలో వెలుగులోకి వచ్చిన భారీ అక్రమ నిర్మాణ వ్యవహారం ఇప్పుడు మరింత వివాదాస్పదంగా మారుతోంది. మున్సిపల్ అధికారులు ఇచ్చింది మాత్రం రెసిడెన్షియల్ పర్మిట్.. కానీ నిర్మించిందేమో కోట్ల రూపాయల కమర్షియల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్..! ఈ వ్యవహారంపై పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వేళ.. తాజాగా మున్సిపల్ అధికారుల చర్యలే ఇప్పుడు అనుమానాలకు తావిస్తున్నాయి.. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ శాఖ రికార్డుల ప్రకారం రెసిడెన్షియల్ భవనానికి మాత్రమే అనుమతి ఉన్నట్లు సమాచారం..అయితే వాస్తవానికి అక్కడ భారీ కమర్షియల్ హాస్పిటల్ నిర్మాణం..

# కుమ్మక్కు.. పనులు..!

- ఎల్లెల్సీ కాలువ నిర్మాణంలో గోల్‌మాల్
- నాణ్యతకు తూట్లు
- నచ్చిన వారికే కాంట్రాక్ట్ పనులు
- పర్యవేక్షించే అధికారులపై ఒత్తిళ్లు
- అధికారులు, కాంట్రాక్టర్ల మధ్య ఒప్పందాలు

2లో



పర్యవేక్షణ లోపం.. చూసే.. వారుండరు.. అడిగే వారు అసలుండరు.. నాశిరకంగా నిర్మాణాలు సాగించినా తమకేం భయం అంటూ ఎల్లెల్సీ నిర్మాణ కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులను నాశిరకంగా చేపట్టడంతో నిర్మించిన కొన్ని రోజులకే కూలిపోయే ప్రమాదం పోంచి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాల్వల లైనింగ్ పనుల్లో నాణ్యతకు తూట్లు పోడుస్తూ.. అధికారులు, కాంట్రాక్టర్ల కుమ్మక్కు పనులపై వార్త అందిస్తున్న.. ప్రత్యేక కథనం.



**ఆదోని విద్య, మే 26 ప్రభాతవార్త :** కరువు జిల్లాల వరప్రదాయని సీమ ప్రజల కల్పవృక్షం లక్షలాది ఎకరాలకు సాగునీరు వందలాది గ్రామాలకు త్రాగునీరు అందించే తుంగభద్ర డ్యామ్ ప్రధాన కాలువలు అనేక సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరి నానాటికి ఈ ప్రాంత ప్రజల నీటి కొరతను తీర్చలేని పరిస్థితుల్లో అప్పటి ఆంధ్ర కర్ణాటక ప్రభుత్వాలు 2023న దాదాపు...

## పొన్నకల్లులో ఘటనకు కారుకులెవ్వరైనా ఉపేక్షించేది లేదు

– కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు



**గూడూరు,మే 26, ప్రభాతవార్త :** గూడూరు మండలం పొన్నకల్లు గ్రామంలో జరుగుతున్న దాడులకు,సంఘటనలకు కారుకులెవ్వరైనా ఉపేక్షించేది లేదని కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు హెచ్చరించారు. మంగళవారం ఎంపి అగ్ని ప్రమాదంలో పశుగ్రాసం కొల్పోయిన రైతు కుటుంబాలను సందర్శించి పరామర్శించారు. అనంతరం ఎంపి ఇక్కడి విలేఖరులతో మాట్లాడారు. ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో రాజకీయ కక్షలకు పాల్పడితే సహించేది లేదన్నారు. రాజకీయ కక్షలతోనే గ్రామంలో రైతుల గడ్డివాములను తగులబెట్టారన్న విషయాన్ని బాదిత కుటుంబాలు ఎంపికి విన్నవించారు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ చేసి బాదితులకు అన్ని విధాల ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపి బాదిత రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఎంపి వెంట టీడీపీ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు క్రిష్ణ,కురువ సంఘం నాయకులు రంగస్వామి,టీ.శ్రీనివాసులు,పాల సుంకన్న, చిరంజీవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు, యూరియా లభ్యతపై సమీక్ష



**నంద్యాల, మే 26,ప్రభాతవార్తప్రతినిధి :** రాబోవు ఖరీఫ్ సీజన్‌కు ధాన్యము కొనుగోలు అలాగే యూరియా దిగమతులపై రాష్ట్ర మంత్రులు బిసి జనార్ధనరెడ్డి, యన్‌యండి పరూక్‌తో కలెక్టరు రాజకుమారి చర్చించారు. మంగళవారం ఉదయం నంద్యాల రోడ్డు భవనాల అతిది గృహములో రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి న్యాయ,ముస్లింమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్‌లు ఉన్నారని సమాచారము తెలుసుకున్న కలెక్టరు వారినికలిసి పుష్పగుచ్చము అందించారు అనంతరము జిల్లాలో వచ్చే ఖరీఫ్ సాగుపై మంత్రులతో కలెక్టరు చర్చించారు. రాబోవు ఖరీఫ్ సాగుకు అవసరమైన యూరియా, దిగుమతి, అలాగే ధాన్యము కొనుగోలు విషయాలపై వారికి చర్చించారు

## సీప్లేన్‌పై విమర్శలు తగవు



**కర్నూల్ హాస్పిటల్ మే 26 ప్రభాతవార్త :** గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ సీప్లేన్‌కు కేవలం ట్రయల్ రన్ మాత్రమే నిర్వహించారని, ప్రారంభోత్సవం జరగలేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ఎస్వీ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమన్నారు. 2017లోనే చంద్రబాబు నాయుడు సీప్లేన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారని, తర్వాత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని పట్టించుకోలేదని ఆమె విమర్శించారు. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విజయవాడ-శ్రీశైలం మార్గంలో ట్రయల్ విజయవంతంగా నిర్వహించారని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గుర్తించి ప్రజా సమస్యలపై సూచనలు ఇవ్వాలని ప్రతిపక్షాలకు ఆది కృష్ణమ్మ సూచించారు. అనవసర విమర్శలతో ప్రజలను తప్పుదారి పట్టించడం సమంజసం కాదన్నారు.

# ఇంటి పేరు మార్చి.. నకిలీ రిజిస్ట్రేషన్..!

: అసలు యజమానులకు తెలియకుండా రిజిస్ట్రేషన్..!
: అఫిడవిట్‌తో నకిలీ యజమాన్యం సృష్టించిన ముఠా?
: అఫిడవిట్ ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్
: అంగట్లో సరుకుల్లా అఫిడవిట్లు...



**ఎమ్మిగనూరు టౌన్,మే ,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన భూమి మోసం సంచలనంగా మారింది. రెండు గ్రామాల్లో భార్య, భర్తల పేర్లు ఒకేలా ఉండ టాన్ని ఆసరాగా తీసుకుని అఫిడవిట్‌లతో నకిలీ యజమాన్యం సృష్టించి భూమిని విక్రయించిన ఘటనపై బాధితులు పోలీసు లను ఆశ్రయించారు. కలుగొట్ల గ్రామానికి చెందిన ఈడిగ పద్మావతి భర్త ఈడిగ ఉరుకుందుకు సర్వే నంబర్ 439బిలో 0.91 సెంట్ల వ్యవసాయ భూమిని 2003 సంవత్సరములో కొనుగోలు చేసారు. డాక్యుమెంట్ నంబర్ 1074/2003.ఖాతా నంబర్ 1410,ఎల్ పి ఏం నంబర్ 155 గా రెవెన్యూ రికార్డుల్లో నమోదైన ఈ భూమి కొన్న కాలం నుండి వారి కుటుంబం సాగుచేస్తూ వస్తోంది. అయితే అదే గ్రామానికి చెందిన గ్రామ తలారి మాల వెంకటరాముడు కుమారుడు మాల వాసు ఈ భూమిపై కన్నేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. కందనాతి గ్రామంలో మాల పద్మావతి భార్య మాల ఉరుకుందు అనే దంపతులు ఉండటాన్ని గమనించిన వాసు, పేర్ల సారూప్యతను ఆసరాగా తీసుకుని మోసానికి పథకం రచించినట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో మాల పద్మావతి అలియాస్ ఈడిగ పద్మావతి, భార్య మాల ఉరుకుందు అలియాస్ ఉరుకుందు అంటూ అఫిడవిట్ తయారు చేయించి అసలు యజమానురాలిగా చూపించినట్లు సమాచారం. మురళీకృష్ణ అనే న్యాయవాది ద్వారా ఈ అఫిడవిట్ తయారైనట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.ఆ అఫిడవిట్ ఆధారంగా 18122025న రిజిస్ట్రేషన్ నంబర్ 11410/2025 ద్వారా మాధవరం గ్రామానికి చెందిన బారికి ఉరుకుందు తండ్రి పెద్ద వెంకటేశ్వర్లుకు రూ.16 లక్షలకు భూమిని విక్రయించినట్లు తెలిసింది.ఇక ఈ వ్యవహారంలో ఎమ్మిగ నూరు పట్టణంలో అఫిడవిట్లు అంగట్లో సరుకుల్లా జారీ అవుతున్నాయన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సరైన ధృవీకరణలు లేకుండా అఫిడవిట్లు ఇవ్వడం వల్లే ఇలాంటి మోసాలకు అవకాశం కలుగుతోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం అసలు యజమానులకు తెలియకుండానే సాగి పోయింది. ఇటీవల క్రాప్ లోన్...

# శ్రీశైలం మల్లన్న హుండి..
# ఆదాయం రూ.5.28 కోట్లు..!



**శ్రీశైలంప్రాజెక్టు,మే26,ప్రభాతవార్త** శ్రీశైలం మల్లన్నక్షేత్రంలో హుండి లెక్కింపులు మంగళవారంనాడు జరిగాయి.ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.5,28,37,281/-ల నగదు రాబడిగా లబించింది.కాగా ఈ హుండిల రాబడిని భక్తులు గత 33 రోజుల్లో సమర్పించడం జరిగింది.అదే విధంగా ఈ హుండిలో 96 గ్రాముల 500 మిల్లిగ్రాముల బంగారు,3 కేజిల 780గ్రాముల వెండి లబించాయి.అదే విధంగా విధంగా 321 - యుఎస్‌ఏ డాలర్లు, 20 - యు.ఎ.ఇ దిర్హామ్స్, 2-సింగపూర్ డాలర్లు,25-ఇంగ్లాండు పౌండ్స్,14-మలేషియా రింగిట్స్, 35-ఆస్ట్రేలియా డాలర్లు,01-కువైట్ దినార్, 105 -కెనాడా డాలర్లు, -200 - ఓమన్ బైసాలు, 5-కత్తారు రియాల్స్,మొదలైన విదేశీ కరెన్సి కూడా ఈ హుండిల లెక్కింపులో లబించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ హుండిల లెకి ్కంపులో ఈఓ ఎం.శ్రీనివాసరావు,పలు విబాగాల యూనిట్ అధికారులు,పర్యవేక్షకులు,సిబ్బంది,శివసేవకులు ,తదితరులు పాల్గోన్నారు.



## పేకాటలో పేచీ..
## వ్యక్తిపై కత్తితో దాడి..!

**కోసిగి, మే 26, ప్రభాతవార్త :** మండలంలోని మూగలదొడ్డి గ్రామానికి చెందిన గుడిసె రాఘవేంద్ర అనే వ్యక్తి మునేష్‌లు ఇద్దరు కలసి పేకాటా ఆడుతూ మధ్యలోపేచి వచ్చి రాఘవేంద్ర అనే వ్యక్తిపై మునేష్ దాడి చేసి గాయ పరిచిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది.. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు గుడిసె రాఘవేంద్ర అనే వ్యక్తి, మునే ష్‌అనే అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తితో పాటు మరికొంతమంది కలిసి సోమవారం రాత్రి గ్రామ శివారులలోని పొలాల్లో పేకాట ఆడేందుకు వెళ్లారు.. రాత్రంతా పేటాట ఆడుతూ మద్యంసేవిస్తూ జాగారం చేసారు.. అయితే వారి మధ్యలో డబ్బుల విషయంలో ఇచ్చి పుచ్చుకునే దానిలో వాదోపవాదాలు చేసుకుని ఘర్షణపడ్డారు.. దీంతో మునేష్ తన వద్ద అప్పటికే ఉన్న కత్తితో రాఘవేంద్ర చేతి భాగం, శరీర వెనుక భాగంలో పొడిచాడు.. దీంతో తీవ్ర గాయాలు అయ్యాయి..రక్త గాయాలతో ఉన్న గుడిసె రాఘవేంద్రను వెంటనే మంగళవారం తెల్లవారుజామున కోసిగి ప్రాథమిక వైద్య కేంద్రంకు తీసుకొచ్చారు.. అక్కడ ప్రథమ చికిత్స చేసారు.. రక్తం ఎక్కువగా పోతుండడంతో మెరుగైన చికిత్సకోసం 108 వాహనంలో ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించా.. ఈ సంఘటనపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు..



## ప్రభుత్వ సేవల్లో పారదర్శకత పెంచి..
# ప్రజల్లో సానుకూల అభిప్రాయం తేవాలి

- పర్సెప్షన్ సర్వేలో మెరుగైన ఫలితాలు సాధించాలి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల,మే 26,ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్షేమ పథకాల అమలులో ప్రజల సంతృప్తి అత్యంత కీలకమని, ప్రతి ఉద్యోగి ప్రజల వద్ద విశ్వాసాన్ని పెంపొందించే విధంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా సంభంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో పెన్సన్ పంపిణి విధానం, ప్రజల అభిప్రాయ సేకరణ, పారదర్శక సేవల అమలుపై మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డిఎల్‌డిఓలు, ఎస్‌జిఎస్‌ఢభ్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, ఢభూ ్యఎంఎ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ, డిప్యూటి సిఈఓ సుబ్బారెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి లలితాబాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజల్లో ప్రభుత్వ కార్యక్రమాలఅమలుపై సానుకూల అవగాహన పెంపొంధించేందకు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని మండల అధికారులను ఆదేశించారు. పెన్సన్ పంపిణికి సంభంధించిన విధానాలపై ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు జిల్లాలోని 4 వేలకు పైగా పెన్సన్ పంపిణి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వాటి పోటోలను రాష్ట్ర కార్యాలయానికి పంపించాలని యంపిడివో లను ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల స్పందనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తున్నదని ఇప్పటికే 49 శాఖల పనితీరుపై పర్సెప్షన్ సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 2 లక్షల 16 వేల మంది పెన్సన్ లబ్ధిదారులకు ప్రతి నెల రూ.98 రోట్ల మేర పెన్సన్లు అందజేస్తుండగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారురూ.3500 కోట్లు ఖర్చు చేస్తున్న నేపథ్యంలో ప్రజల్లో అసంతృప్తికి తావులేకుండా సేవలు అంధించాల్సిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. పెన్సన్ పంపిణిఒపై నిర్వహించే సర్వేలో ఇంటి వద్దకే పెన్సన్ అంధించారా అధికారుల ప్రవర్తన ఎలా ఉంది , లంచం లేదా ఇతర డబ్బులు అడిగారా అనే మూడు కీలక ప్రశ్నలను అడుగుతున్నట్లు కలెక్టర్ వివరించారు. పెన్సన్లను తప్పని సరిగా లబ్దిదారుల ఇంటి వద్దనే నిర్దేశిత 300 మీటర్ల పరిధిలో అందించాలని, ప్రతి పంపిణీకి జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. పలువురిని ఒకే చోటకు పిలిచి పంపిణి చేయడం వల్ల ప్రజల నుంచి ప్రతికూల స్పందన వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి సోమవారం ముఖ్యమంత్రి స్థాయిలో ప్రతి గురువారం చీప్ సెక్రటరీ స్థాయిలో పర్సెప్షన్ సమీక్షలు జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ప్రజల ఫీడ్బ్యాక్‌ను రియల్‌టైమ్ లో పర్యవేక్షిస్తోందని, థర్డ్ పార్టీ బృందాలు కూడా పని చేస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల నుంచి ఎటువంటి లంచాలు ఆశించకుండా పారదర్శకంగా సేవలు అంధించాలనిఅన్ని ప్రశ్నల్లో 100శాతం సానుకూల పలితాలు సాధించేలా కృషిచేయాలని అధికారులకు సూచించారు. పెన్సన్‌లతో పాటు చెత్త సేకరణ తాగునీటి నాణ్యత, వీధి దీపాల నిర్వహిణ వంటి అంశాలపై కూడా ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తున్నట్లు తెలిపారు.వారానికి కనీసం రెండుసార్లు చెత్త సేకరణ జరుగుతుందా , తాగగనీటి నాణ్యత సంతృప్తికరంగా ఉందా? వంటి ప్రశ్నలపై అధికారులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు.

# కుమ్మక్కు.. పనులు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రూ. 916 కోట్లను ఈ కాల్వల లైనింగ్ పనులకు శ్రీకారం చుట్టాలని భావించి టెండర్లను ఖరారు చేసింది. తుంగభద్ర డ్యాం ద్వారా కుడి ఎడమ కాల్వల ద్వారా కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలో నాలుగు లక్షల 35 వేల ఎకరాల ఆయకట్టు కలిపి చిత్రీకరిస్తూ 1955 57సంవత్సరంలో కాలువలను పూర్తి చేశారు. దాదాపు 70 సంవత్సరాలుగాఈ కాల్వల ద్వారా నీటి సరఫరా చేయడం వల్ల కాల్వల లోగట్లు బలహీనపడి తరచూ గండ్లు పడుతూ సకాలంలో రైతాంగానికి నీటిని అందించలేని పరిస్థితుల్లో ప్రభుత్వాలు స్పందించి 6040శాతం నిధులను ఇరు ప్రభుత్వాలు కేటాయించాయి. ఇప్పటికే దాదాపు 80 శాతం మేరగా పనులు పూర్తి అయినట్లు అధికార వర్గాలు తెలిపారు. 202324 సంవత్సరానికి గాను టెండర్లు పిలవగా వివిధ కంపెనీలు టెండర్ ప్రక్రియలో పాల్గొని పనులు దక్కించుకున్నారు. హెచ్ ఎల్ సి పనులు మాత్రం నత్త నడకన సాగుతుంటే గుండ్ల కేరి కే యం నుండి కర్నూలు జిల్లా అనువాల్ గ్రామం వరకు మొత్తం 250 కిలోమీటర్ల లైనింగ్ పనులకు టెండర్లు ఖరారు అయ్యాయి. ఇందులో 205 కిలోమీటర్ల లైనింగ్ వరకు 2024 నాటికి పూర్తిగా అప్పటి నుండి 45 కిలో మీటర్ల మేర 202526 ఇప్పటివరకు దాదాపు లైనింగ్ పనులు పూర్తి కావస్తున్నాయి. గత ప్రభుత్వంలో కాంట్రాక్టులు దక్కించుకున్న వారిలో అధిక భాగం అప్పటి అధికార పార్టీకి చెందిన వారు కావడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ జిల్లాలకు చెందిన అధికార పార్టీ నేత ఒకరు తానుకు అనుకూలంగా ఉన్నవారికి బిల్లులు చెల్లించే విధంగా చక్రం తిప్పుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇది ఇలా ఉండగా తుంగభద్ర బోర్డు లోఉన్న ఆంధ్ర అధికారులు కాంట్రాక్టర్లకు ఆ నేతకు రాజీ కుదిరి బిల్లులు మంజూరు ఏవిధంగా సహకరిస్తున్నారో తెలుస్తుంది. ఎల్.ఎల్.సి లైనింగ్ పనులను 11 విభాగాలుగా విభజించి వివిధ నిర్మాణ సంస్థలకు అప్పగించారు. నాయకులు అధికారులు లాలూచి కారణంగా కాంట్రాక్టర్లు పనులలో నాణ్యతకు తిలోదకాలిచ్చి నాసిరకంగా పనులు చేయబడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. లైనింగ్ నిర్మాణ పనులు టెండర్ నిబంధనల ప్రకారం 10 ఎంఎం ఇనుప చూవలను వాడాల్సి ఉండగా 8 ఎంఎం సువాలను మాత్రమే వాడుతున్నట్లు క్వాలిటీ కంట్రోల్ అధికారులు గుర్తించి నట్లుగా సమాచారం. అలాగే కాంక్రీట్ లోకి ఇసుకకు బదులుగా రాతి పిండి (డస్ట్)వాడడం ద్వారా సిమెంట్ వినియోగం భారీగా తగ్గించడంతో నిర్మాణం చేపట్టిన కొన్ని నెలల్లోనే పగులు వచ్చే అవకాశం మెండుగా ఉంది. లైనింగ్ నిర్మాణంలో నాణ్యత లోపిస్తుందా నాణ్యత అలాగే కాలువలలో పూడికసరిగా తీయకపోవడం వల్ల లైనింగ్ క్రింది భాగం కృంగిపోయే అవకాశం ఉందని పేరు వెల్లడించడానికి ఇష్టపడని సంస్థ ఉద్యోగి ఒకరు ప్రభాతవార్తకు తెలిపారు.ఇదిలా ఉండగా చిన్న చిన్న పనులు ఇంకా పూర్తికాకున్నా తుంగభద్ర బోర్డు అధికారులు 2026 27సంవత్సరానికి గాను రూ. 200కోట్లకు పైగా కర్ణాటక ట్రెజరీ 2 నుండి పోర్టల్ అప్లోడ్ చేయడంలో పలు అనుమానాలకు తావిస్తుంది. ఈనెల 2న బళ్లారి ఇరిగేషన్ ఈ ఈ కి బిల్లులు మంజూరు చేయాలని అనుమతినిస్తూ బోర్డు అధికారులు ఉత్తర్వులు ఇవ్వడం పలు సందేహాలకు తావిస్తుంది. జరిగిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి క్వాలిటీ కంట్రోల్ తనిఖీలు నిర్వహించి ఉన్నతాధికారులు చేసిన తర్వాతనే లెటర్ అఫ్ క్రెడిట్ ( ఎల్ ఓ సి)పంపాలి. ఎల్ఓసిలో పేర్కొన్న 106 పనులకు దాదాపు రూ. 211.46 కోట్లు చెల్లింపులకు అనుమతినివ్వడం పలు సందేహాలకు తావిస్తుంది.106 పనులకు గాను 23 ఇంకా పూర్తికాలేదు. వీటికి బిల్లులు మంజూరు కానట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా వరుసగా మీడియాలో కథనాలు రావడంతో సీఎం ఓ కర్నూల్ ఇరిగేషన్ ఎస్సీ కర్నూలు జిల్లా కలెక్టర్ ను నివేదిక కోరినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఏది ఏమైనా లక్షలాదిమంది రైతులు ప్రజలకు ఆశా దీపమైన ఎల్.ఎల్.సి హెచ్.ఎల్.సి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి అవినీతికి పాల్పడిన అధికారులు కాంట్రాక్టర్లను బాధ్యులు చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ.25,116 విరాళం..



**బనగానపల్లె, మే 26 ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆలయ అభివృద్ధి కోసం దాతలు విరాళం అందజేశారు. కడప జిల్లా రాజుపాలెం మండలం గోపల్లె గ్రామానికి చెందిన యర్రబండి రామసుబ్బారెడ్డి, రాజేశ్వరమ్మ దంపతుల కుమారుడు సుదర్శన్ రెడ్డి వారి ధర్మపత్ని హిమబిందు గారు కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ.25,116/ నగదును విరాళంగా అందించారు. ఈ విరాళాన్ని ఆలయ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. అనంతరం దాతలను ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మహిళల రక్షణే.. మా బాధ్యత..!

**: సీఐ ఇంతియాజ్ భాష**



**డోన్, మే 26, ప్రభాతవార్త :** మహిళల రక్షణే మా బాధ్యత అని పట్టణ సీఐ ఇంతియాజ్ భాష అన్నారు మంగళవారం పట్టణంలోని జండా కట్ట వీధిలో మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం శక్తి టీం ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మహిళలకు ఎటువంటి చిన్న సమస్య వచ్చినా శక్తి టీం ద్వారా వారి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ప్రతి మహిళ తెలుసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు చిన్నవయసులోనే వివాహాలు చేస్తే ఆ మహిళలు అనారోగ్యాల గురై చిన్న వయసులోనే మరణాలు పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు ప్రతి మహిళకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని సూచించారు అలా కాకుండా తక్కువ వయసులోనే వివాహం చేస్తే వారిపైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు అదేవిధంగా బాలికలపై లైంగిక వేధింపులు యుటీజింగ్లు చేసే వారిపై పోలీస్ ట్రీట్మెంట్ ఉంటుందని ప్రతి ఒక్కరు గమనించాలి అన్నారు ఈ కార్యక్రమంలో మహిళ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి




**ఆదోని, మే 26, ప్రభాతవార్త :** 2014 నుండి 19 వరకు పెండింగ్లో ఉన్న బిల్లులు విషయమై ఎండి అరుణ్ బాబు.హౌసింగ్ చైర్మన్ తాతయ్య బాబుతో విజయవాడలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ మంగళవారం సమావేశం అయ్యారు. ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుంది అని తెలిపారని అన్నారు. గ్రామీణ టు కొత్త ఇల్లు మంజూరుకై చర్చించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

## బక్రీద్ పండగ ప్రశాంతగా జరుపుదాం.. : సీఐ జయన్న



**పత్తికొండ, మే 26, ప్రభాతవార్త :** పత్తికొండ పరిధిలోని ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించడం జరిగింది. రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ, పరస్పర సహకారం, సామరస్య వాతావరణం కొనసాగించడం పై అవసం ౕమైన సూచనలు అవగాహన కల్పించడమైనది. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని అందరికీ సూచించడమైనది

## టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ పనులు వేగవంతం చేయాలి..



**పత్తికొండ, మే 26, ప్రభాతవార్త :**

రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శ సిద్దయ్య గౌడ్ అన్నారు స్థానిక ఈశ్వర్ రెడ్డి భవనం లో విలేకరు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సమయానికి టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ పనులు వేగవంతం చేసి రైతులు పండించిన పంట గిట్టుబాటు లేని సమయంలో జ్యూస్ ఫ్యాక్టరీ ఉపయోగపడే రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు గత 40 సంవత్సరాల నుండి టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ కోస ఎన్నో పోరాటాలు చేసి ఈ ప్రాంతంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి. రైతాంగ సమస్యలను పరిష్కరించాలని అధిక ఎరువుల మందుల ధరలను నియంత్రించాలని కల్తీ పత్తి విత్తనాలను అరికట్టాలని అదేవిధంగా రైతు పంటలను నాశనం చేసే జింకల భారీ నుండి రైతు పంటలను సంరక్షించాలని వాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పెద్దహుల్తి రాముడు, హోసూర్ మధు, మారెళ్ళ రంగస్వామి, పుచ్చికాలమాడ కాసిం, రాముడు పాల్గొనడం జరిగినది..

## యువత పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

**: డాక్టర్ చిట్టి నరసనరసమ్మ**




**కర్నూలు హాస్పిటల్, మే 26, ప్రభాతవార్త :** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ యువతకు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని సూచించారు. గుట్కా, పాన్ మసాలా, హుక్కా వంటి పదార్థాలు కూడా క్యాన్సర్కు కారణమవుతాయని తెలిపారు. స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ సీఎస్కే ప్రకాష్ మాట్లాడుతూ పొగాకు వల్ల నోటి, ఊపిరితిత్తుల, లివర్ తదితర క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో వైద్యులు, పీజీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇస్కఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**కర్నూలు, మే 26, ప్రభాతవార్త ప్రతినిధి :** భారత సాంస్క ృతిక సహకార స్నేహ సంఘం ఇస్కఫ్ కర్నూలు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తుంగ శ్రీధర్ రావు తెలిపారు. మంగళవారం నాడు బ్రహ్మారెడ్డి హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఇస్కఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు బి సుంకన్న అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తుంగ శ్రీధర్ రావు మాట్లాడుతూ 1941 నుంచి ఫ్రెండ్స్ ఆఫ్ సోవియట్ యూనియన్ తో ఇస్కఫ్ సంఘం గత 81 సంవత్సరాల నుండి పనిచేస్తూ ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలకు వ్యతిరేకంగా శాంతి కొరకు ప్రజలను చైతన్యం చేస్తూ పనిచేస్తుందని తెలిపారు. ఇస్కఫ్ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇస్కఫ్ జిల్లా నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా బి.నాగరాజు ఉపాధ్యక్షులుగా ఏ మాధవ శేఖర్, ఈ నాగరాజు గౌడు డి గణేష్ కె, వీఎంసి నాయుడు, నాగరాజు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ మనోహర్ మాణిక్యం , జిల్లా ప్రధాన కార్యదర్శి బి సుంకన్న, జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్ నబి రసూల్ ,కొండప్ప, పి రామకృష్ణారెడ్డి, కే శ్రీనివాసులు, వి నాగరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులుగా జి పుల్లయ్య, జిల్లా గౌర సలహాదారులుగా సి రమేష్, జి నాగ శేషయ్య, నాగరాజు వీరుతోపాటు మరో 17 మంది జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఇస్కఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ దుర్గా శ్రీధర్ రావు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ లెనిన్ బాబు, నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ మునెప్ప ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షామీర్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్షలో డిప్యూటేషన్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

**కర్నూలు, మే 26, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష, కర్నూలు జిల్లా కార్యాలయం పరిధిలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ లోకరాజు తెలిపారు. జీసీడీవో1 మరియు ఐఈడీ కోఆర్డినేటర్1 పోస్టులతో పాటు అసిస్టెంట్ ఏఎల్ఎస్సీఓ1, ఏఎస్ఓ2, ఏపీఓ1 పోస్టులను భర్తీ చేయనున్నట్లు పేర్కొంది. ఈ పోస్టులకు అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తులను సమగ్ర శిక్ష కార్యాలయంలో నేరుగా సమర్పించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 31 వరకు కొనసాగుతుందని, అనంతరం సంబంధిత అధికారుల ద్వారా ధృవీకరణ ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు. హెచ్ఎం, ఎంఈఓ, డీడీఓల ద్వారా జారీ చేసిన ధృవపత్రాలను జతచేసి దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 2 సాయంత్రం 5 గంటలలోపు జిల్లా కార్యాలయానికి అందజేయాలని తెలిపారు. అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్లు, సేవా ధృవపత్రాలు మరియు ఇతర అవసరమైన పత్రాలను జతచేయాలని సూచించారు. అసంపూర్ణ దరఖాస్తులు లేదా గడువు అనంతరం అందిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు. పూర్తి వివరాలు సమగ్ర శిక్ష అధికారిక బ్లాగ్లో అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు.

## పారిశుధ్య పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం



**ఎమ్మిగనూరు టౌన్, మే 26, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ క్లీన్ స్వీప్ – ఒక రాష్ట్రం, ఒక పరిశుభ్రత లక్ష్యం కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పరిధిలోని చూన్నంబట్టి ప్రాంతంలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది చూన్నంబట్టి ప్రధాన వీధులు, రహదారులు మరియు కాలువల్లో విస్తృతంగా శుభ్రపరిచే పనులు నిర్వహించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, చెత్తను సేకరించి మున్సిపల్ వాహనాల ద్వారా తరలించారు. చాలా రోజులుగా పేరుకుపోయిన చెత్తను పూర్తిగా తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు.మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ప్రజలు చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వేయాలని, తడి–పొడి చెత్తను వేర్వేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. అలాగే సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించాలని, నిషేధిత ప్లాస్టిక్ వాడితే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.చూన్నంబట్టి రోడ్డు ఇరువైపులా ఉన్న దుకాణదారులకు ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తూ ప్రతి దుకాణం నుండి వచ్చే చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. పర్యావరణ హిత వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోమాజీ కౌన్సిలర్ కడివెళ్ల దాదా సాహెబ్,హెడ్ కానిస్టేబుల్ మద్దిలేటి, డీఈలు నీరజ, రాజు నాయక్, ఏఈ శ్రీకాంత్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, మెప్మా సీఎంఓ జయవర్ధన్, సచివాలయ సిబ్బంది, ఆర్పీలు, పొదుపు సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, మే 26, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్టి తిథి రోజులలో శ్రీసు బ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజదికాలు దేవస్థానం సేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజల జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలగాలని, వాహన ప్రమాదాలు మొదలైనవి జరుగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పళ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## విద్యార్థులు శ్రద్ధగా వినడం నేర్చుకోవాలి

**పగిద్యాల, మే 26, ప్రభాతవార్త :** విద్యార్థులు శ్రద్ధగా వినడం నేర్చుకోవాలని గ్రంథాలయ అధికారిణి కే. మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ అధికారిణి ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిభిరము నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి మాట్లాడుతూవిద్యార్థులు వినడం ద్వారానే ఎక్కువభాగం విద్యను నేర్చుకుంటారని, కావున విద్యార్థులు వేసవి విజ్ఞాన శిభిరములో ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా విని సందేహాలువుంటే ఉపాధ్యాయులను అడిగితెలుసుకోవాలన్నారు. విద్యార్థులు " మర్యాదరామన్న "కథలలోని " తలారి తీర్పు" అనే కథను విద్యార్థుల చేత చదివించి దాని అర్థము వివరించారు. విద్యార్థులు చెస్, క్యారమ్స్, స్కిప్పింగ్ క్రికెట్, మొదలైన అటలు ఆడుకున్నారు. విద్యార్థులకు బిస్కెట్లు గ్రంథాలయ అధికారిణి కే.మద్దమ్మ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శపాఠశాల, హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ పర్మిట్తో.. మెగా హాస్పిటల్.. దందా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చేపట్టడమే కాకుండా..అదనపు అంతస్తులు కూడా నిర్మించినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు ఒకటి.. నిర్మాణం ఇంకొకటి అన్నట్టుగా బహిరంగంగానే నిబంధనలకు తూట్లు పొడిచారని ప్రజలు మండిపడుతున్నారు. ఫైర్ పార్కింగ్ క్లియరెన్స్,ట్రాఫిక్ అనుమతులు,బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ వంటి కీలక అంశాల్లోనూ భారీ ఉల్లంఘనలు జరిగాయన్న ప్రచారం పట్టణంలో హాట్ టాపిక్గా మారింది.కోట్ల రూపాయల నిర్మాణం సాగుతున్నా.. సంబంధిత శాఖలు ఇంతకాలం ఎందుకు మౌనం పాటించాయన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. వ్యవహారం బయటకు రావడంతో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు భవన యజమానికి నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ ఫ్లోర్లను డిమాల్షన్ చేస్తామని కూడా ప్రకటించినట్లు సమాచారం. దీంతో అక్రమ నిర్మాణంపై బుల్డోజర్ గర్జించబోతుందంటూ పట్టణంలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. అయితే తాజాగా జరిగిన పరిణామాలు ప్రజల్లో మరింత అనుమానాలకు దారితీశాయి. భారీ అక్రమ నిర్మాణాన్ని పూర్తిగా తొలగించాల్సిన మున్సిపల్ అధికారులు..కేవలం తూతూ మంత్రంగా సైడ్ వాల్స్ మాత్రమే కొట్టేసినట్లు సమాచారం. దీంతో ఇదేనా డిమాల్షన్ చర్యలు..? అంటూ ప్రజలు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారు. రెసిడెన్షియల్ అనుమతితో కమర్షియల్ హాస్పిటల్ నిర్మించడం ఒక ఎత్తయితే. అనుమతిని మించి అదనపు అంతస్తులు నిర్మించడం మరో పెద్ద ఉల్లంఘనగా ప్రజలు పేర్కొంటున్నారు.అలాంటప్పుడు పూర్తి అక్రమ నిర్మాణాన్ని తొలగించకుండా.. కేవలం సైడ్ వాల్స్ కొట్టడం వెనుక అసలు కారణం ఏమిటన్నదే ఇప్పుడు పట్టణంలో హాట్ టాపిక్గా మారింది.! సాధారణ ప్రజలు ఇంటి ముందు ఒక అడుగు షెడ్ వేసినా పూర్తిగా కూల్చేస్తారు.. మరి కోట్ల రూపాయల అక్రమ భవనాల విషయంలో మాత్రం ఇలా తూతూ మంత్రంగా చర్యలేనా..? అంటూ ప్రజలు మండిపడుతున్నారు. ఇక ఈ వ్యవహారానికి రాజకీయ అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు మరింత బలపడుతున్నాయి. కొందరు నాయకుల ఒత్తిళ్లతోనే పూర్తి డిమాల్షన్ ఆగిపోయిందా..? లేక అధికారులే ఒత్తిడికి లోనయ్యారా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడు అందరి చూపు కూటమి ప్రభుత్వంపైనే ఉంది. చట్టాన్ని అమలు చేసి,పూర్తి అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తుందా.. లేక సైడ్ వాల్స్ కొట్టేసి కేసును మూసివేస్తుందా.. అన్నది జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరి మున్సిపల్ బుల్డోజర్ నిజంగా అక్రమ ఫ్లోర్లపై గర్జిస్తుందా..? లేక రాజకీయ ప్రభావం ముందు చట్టమే మౌనంగా మారుతుందా..? అనేది వేచి చూడాల్సిందే..

## ఇంటి పేరు మార్చి.. నకిలీ రిజిస్ట్రేషన్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రెన్యూవల్ కోసం బ్యాంకుకు వెళ్లిన బాధితులకు భూమి మీ పేరున లేదు అని అధికారులు చెప్పడంతో వారు ఒక్కసారిగా షాక్కు గురయ్యారు. వెంటనే రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వెళ్లి విచారణ చేయగా అసలు విషయం బయటపడింది.దీంతో బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు భూమి కొనుగోలు చేసిన వారికి, అమ్మిన వారికి నోటీసులు జారీ చేసి విచారణ చేపట్టినట్లు సమాచారం.అఫిడవిట్ అంటే న్యాయపరమైన పత్రం. కానీ ఇప్పుడు అది అంగట్లో సరుకులా మారిపోయిందా? అంటూ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇంటి పేర్లు మార్చి అఫిడవిట్లతో భూములు అమ్ముకొనే పరిస్థితి వస్తే సామాన్య రైతులకు రక్షణ ఎక్కడ ? అని ప్రశ్నిస్తున్నారు.పూర్తి స్థాయి దర్యాప్తు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భూమిని అసలు యజమానులకు తిరిగి అప్పగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## అధికారులపై.. పార్టీ నేతల.. అజమాయిషి..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో జరుగుతున్న సమావేశాల్లో అధికార పార్టీ నాయకులు పాల్గొనడం ప్రోటోకాల్ ఉల్లంఘన కాదా.. అనే అంశంపై రాజకీయ వర్గాలు, ప్రజాసంఘాల్లో చర్చ కొనసాగుతోంది. ఇటీవల రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కర్నూలు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు సంబంధించిన మైనింగ్ ఎక్సైజ్ విభాగాలతో కలెక్టరేట్ కాంప్లెక్స్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారుల పనితీరు, లక్ష్యాలు సాధించడం పై ఆ కార్యక్రమం నిర్వహించారు. ఆ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుడిసె కృష్ణమ్మ, మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జి రాఘవేంద్ర పాల్గొనడం విమర్శలకు దారితీసింది. అధికారికంగా జిల్లా పరిపాలన, శాఖల సమీక్ష కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ పదవులు నిర్వహిస్తున్న నాయకులు హాజరు కావడం సరైందేనా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అంతకుముందు జిల్లా ఇన్చార్జి మంత్రి నిమ్మల నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో సైతం టిడిపి నేత పాల్గొన్నారు అంటే ఇక్కడ పాల్గొనమంటే సభలో కాదు వేదికపై మంత్రులు అధికారులతో సహా కూర్చోవడం జరిగింది. ఇది ఒక్క సంఘటన మాత్రమే కాదని, గత కొంతకాలంగా జిల్లాలో జరుగుతున్న పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో కూడా అధికార పార్టీకి చెందిన నాయకులు పాల్గొంటున్నారని రాజకీయ ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కలెక్టరేట్ సమావేశాలు, శాఖల సమీక్షలు, అభివృద్ధి పనుల పరిశీలనలు, ఇసుక రీచ్ల తనిఖీలు, సంక్షేమ పథకాల ప్రారంభోత్సవాల్లో అధికారులతో పాటు పార్టీ నాయకులు కూడా వేదికలపై కనిపించడం సాధారణంగా మారిందని పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి ప్రోటోకాల్ నిబంధనలు స్పష్టంగా ఉన్నాయని, ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ ఉన్న పదవులలో ఉన్న వారు మాత్రమే అధికారిక హోదా ప్రకారం స్థానం కల్పించాల్సి ఉంటుందని పరిపాలనా వర్గాలు చెబుతున్నాయి. పార్టీ పదవుల్లో ఉన్న నాయకులకు ప్రభుత్వ సమీక్ష సమావేశాల్లో అధికారిక పాత్ర ఉండదు. ఇక జిల్లా అధికారుల పాత్రపైనా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జిల్లా స్థాయి అధికారులు, శాఖాధికారులు పాల్గొనే అధికారిక సమావేశాల్లో ప్రోటోకాల్ అమలు బాధ్యత ఎవరిది? సమావేశానికి ఎవరిని అనుమతించాలి, ఎవరిని అనుమతించకూడదు అనే విషయంలో స్పష్టమైన మార్గదర్శకాలు పాటిస్తున్నారా అనే అంశంపై చర్చ కొనసాగుతోంది. కొంతమంది రాజకీయ విశ్లేషకులు మాత్రం ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల మధ్య స్పష్టమైన రేఖ ఉండాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. అధికార యంత్రాంగం రాజకీయ ప్రభావానికి లోనవుతోందనే అభిప్రాయం కలగకుండా పరిపాలన వ్యవస్థ నిష్పాక్షికంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో జిల్లాలో జరుగుతున్న అధికారిక సమావేశాల నిర్వహణ, ప్రోటోకాల్ అమలు, రాజకీయ నాయకుల హాజరు వంటి అంశాలపై ప్రభుత్వం లేదా జిల్లా యంత్రాంగం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. కాగా ఈ విషయంపై వివరణ తీసుకునేందుకు జిల్లా రెవెన్యూ కార్యాలయంలోని ప్రోటోకాల్ విభాగాన్ని సంప్రదించగా అక్కడికి అధికారి వెంకటేష్ మాట్లాడుతూ.. తాము రాజకీయ నాయకులను కార్యక్రమాలకు పిలవమని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం వివాదాంశాలుగా ఉన్న సమావేశాలు తమ పరిధిలో జరగలేదని.. ఆయా సంబంధిత విభాగాలు ఆ కార్యక్రమాలు నిర్వహించాయన్నారు.

## సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి



**నంద్యాల క్రైమ్, మే 26, ప్రభాతవార్త :** ఇటీవల కాలంలో సాంకేతికతను అసరాగా చేసుకుని సైబర్ నేరగాల్లు సరికొత్త పద్దతుల్లో అమామక ప్రజలను మోసం చేస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా యస్పి సునీల్ షేరాన్ సూచించారు,. ఈసందర్భముగ అయన మాట్లాడుతూ నకిలీ ఎపికె ఫైల్స్ అనిదికార లోన్ మాప్స్ అదిక లాబాల అశ చూపించడము మరియు ఇతర డిజిటల్ మోసాల పట్ల కింది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నకిలీ ఏపికె ఫైల్స్ తీవ్ర ముప్పు సైబర్ నేరగాళ్లు వాట్సాప్ యస్యంయస్ ల ద్వారా అర్టిఓఈ చలరా వెడ్డింగ్ ఇన్విటేషన్ లింకులు పంపిస్తారు జాగ్రత్తఈ లింకుల ద్వారా డౌన్ లోడ్ అయ్యే ఎపికె ఫైల్స్ మీ ఫోన్లో ఇన్స్టాల్ అయితే మీ బ్యాంకు ఖాతా వ్యక్తిగత డేటా మొత్తం సైబర్ ముఠాల చేతుల్లో వెళ్లాపోతుందని చెప్పారు. ఇలా చాలా రకాలమోసాలు చేస్తారని హెచ్చరించారు.

## విద్యా హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలి



**ఎమ్మిగనూరు టౌన్,మే 26,ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణములోని ఎంపీజే కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) నాయకులు విద్యా రంగ సమస్యలపై మంగళవారం ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాలని, విద్యా విధానంలో శాస్త్రీయత పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ రాష్ట్రంలో పాఠశాలల ప్రారంభానికి మరో 15 రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో విద్యార్థులకు అందించాల్సిన స్కూల్ కిట్లు, యూనిఫార్ములు, పాఠ్యపుస్తకాలు తదితర మెటీరియల్స్ను సకాలంలో పంపిణీ చేయాలని విద్యాశాఖను కోరారు.పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో సుప్రీంకోర్టు సూచించిన విద్యా హక్కు చట్టం అమలులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వాలు మారినా ఈ చట్టం అమలుపై సరైన శ్రద్ధ చూపలేదని ఎంపీజే అసంతృప్తి వ్యక్తం చేసింది. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితుల కారణంగా విద్య మధ్యలోనే మానేసే విద్యార్థుల సంఖ్య లక్షకు పైగానే ఉందని, దీనిపై ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. డ్రాప్ఔట్స్ను తగ్గించేందుకు విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాల్కోట్ ఖదీర్ మాట్లాడుతూ విద్యా విధానంలో శాస్త్రీయత లోపించడంతో విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేసినా ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పాడుబడిన పాఠశాల భవనాల స్థానంలో కొత్త భవనాలు నిర్మించి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐడియల్స్ యూత్ మూవ్మెంట్ పట్టణ అధ్యక్షుడు ముల్లా ఇస్మాయిల్, ఎంపీజే పట్టణ కార్యదర్శి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలకు అద్దె భవనం అవసరం

**కర్నూలు అర్బన్, మే 26, ప్రభాతవార్త :** కర్నూలు అర్బన్ పరిధిలో నిర్వహించబడుతున్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలురు) విద్యార్థులకు ప్రస్తుతం సరిపడా వసతి లేకపోవడంతో, విద్యార్థుల నివాసం మరియు విద్యా అవసరాల కోసం అనుకూలమైన భవనాన్ని అద్దెకు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ప్రకటన విడుదల చేసింది. కర్నూలు పట్టణానికి 10 కిలోమీటర్ల పరిధిలో ఉండే భవనాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం అద్దె చెల్లించబడుతుందని పేర్కొన్నారు. భవనంలో కనీసం 20 గదులు, 15 టాయిలెట్లు, 15 బాత్రూములు, అన్ని వసతులు కలిగిన కిచెన్, డైనింగ్ హాల్, ఆట స్థలం, కాంపౌండ్ వాల్, తాగునీటి సదుపాయం తప్పనిసరిగా ఉండాలని అధికారులు వెల్లడించారు. అర్హత గల భవన యజమానులు జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయం, బిర్లా గేట్, కర్నూలులో ప్రధానోపాధ్యాయుడు ఈ. శివకృష్ణ ను సంప్రదించాలని గిరిజన సంక్షేమ సాధికారిక అధికారి (డి.ఎస్.టి డబ్ల్యూ ఈ.ఓ) దేవళ్ల సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# వ్యవసాయ ఇన్పుట్ డీలర్లకు శిక్షణా తరగతులు




**నందికొట్కూరు, మే 26, ప్రభాతవార్త:** స్తానిక మండలపరిషత్ కార్యాలయంలో నందికొట్కూరు డివిజన్‌స్థాయి వ్యవసాయ ఇన్పుట్ డీలర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, డిడిఏ గంగాధర్, మార్క్ఫెడ్ డి.ఎం.హరినాథ్ రెడ్డి, ఏడిఏ ఎం.గిరీష్,టెక్నికల్ వ్యవసాయఅధికారి పనేశ్వర్‌రెడ్డి ఇన్పుట డీలర్లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. జూపాడుబంగ్లా వ్యవసాయశాఖ అధికారి కృష్ణారెడ్డి, పగిడ్యాల ఏవో డి.మురళీధర్‌రెడ్డి, పాల్గొన్నారు. **డివిజన్ స్థాయిలోని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి రివ్యూ మీటింగ్:** ఎం.పి.డి.ఓ.కార్యాలయంలో జరిగిన రివ్యూ సమావేశంలో రైతులకు నాణ్యమైన విత్తనం అందేలా, నకిలీ విత్తనం నుండి కాపాడేందుకు తెచ్చిన 1966..సీడ్స్ యాక్ట్ గురించి తెలిపారు. నాణ్యత నియంత్రణ అమ్మే విత్తనం మొలక శాతం, స్వచ్ఛత, తేమ శాతం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు తగ్గకుండా చూడడం, ధృవీకరణ నియంత్రణ: సర్టిఫైడ్ సీడ్ అని లేబుల్ ఉన్న విత్తనం మాత్రమే అధికారికంగా అమ్మాలి, లేబుల్ మీద రకం, తేదీ,మొలక శాతం తప్పని సరిగా ఉండాలి. మోసం నుండి రక్షణ: నకిలీ లేబుల్ వేసినా, కల్తీ విత్తనం అమ్మినా జరిమాన జైలు శిక్ష ఉంటుందని అధికారులు తెలిపారు. రైతులు మందు కొనేటప్పుడే రిజిస్ట్రేషన్ నెంబరు, గడువు తేదీ చూడాలి, లేబుల్ మీద ఉన్న మోతాదుకంటే ఎక్కువ వేస్తే మట్టి, పంట రెండు దెబ్బతింటయని, ధర్తీ మాతా బచావో లో భాగంగా తుక్కువ మందు, సరైన మందు వాడడమే లక్ష్యం అంటూ వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు వివరించారు.

## నందీశ్వర స్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, మే 26, ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా (సర్కారిసేవగా) ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈవిశేషపూజలు నిర్వహించడం జరిగింది. ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతి సౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజిక వర్గాల ప్రజలు సుఖ శాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వర స్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధ జలంతో అభిషేకం నిర్వహించారు. నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడంజరిగింది. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడంజరిగింది.చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## నిత్యన్నదాన వితరణకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, మే 26, ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్య క్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు కర్నూలు వాస్తవ్యులు కె.నాగరాజు కుటుంబ సభ్యులు రూ.1,01,116/-ల విరాళమును మంగళ వారంనాడు పర్యవేక్షకులు కె.శివప్రసాద్‌కు అందజేసారు. అదే విదంగా కర్ణాటక రాష్ట్రం సింధునూరు వాస్తవ్యులు సచిన్ కుమార్‌రెడ్డి అనుదాత రూ.1,00,000/-లను పర్యవేక్షకులు కె.అయ్యన్నకు దాతలు అందజేసారు. ఇరువురు దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## ఎన్రోల్మెంట్ డ్రైవ్ సకాలంలో పూర్తి చేయండి

**నంద్యాల, మే 26, ప్రభాతవార్తప్రతినిధి ;** జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల ఎన్రోల్మెంట్‌ను యాప్‌ను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా సమగ్రగ శిక్ష అడినల్ ప్రాజెక్టు కోఅర్డినేటరు నిత్యానందరాజ్ జిల్లా విద్యావాఖాదికారి జనార్ధనరెడ్డిలు అన్నారు. మంగళవారము స్థానిక డిప్యుటి కార్యాలయంలోని సమావేషభవనములో ఐఈఅర్పిలకు ఒక్క రోజు శిక్షణ కర్యాక్రమము నిర్వహించారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ స్టేట్ రూపొందించిన యాప్ లో మే 5వ తేది నుంచి జూన్ 10 వ తేది వరకు చేస్తున్న ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో ప్రతి ఒక్క ప్రత్యేక అవసరాల గల విద్యాఉ్థలు వచ్చే విదముగా శ్రర్ద తీసుకోవాలన్నారు. ప్రత్యేక అవసరాల పిల్లలకు సేవ చేయడము దేవుడు మీకు ఇచ్చిన వరం అన్నారు. ఇటీవల విద్యాశాఖ మంత్రి నారా.లోకేష్ అద్వర్యంలో సమగ్ర శిక్ష సాహసపేతముగా నిర్వహించిన ఎవరెస్టు శిఖర బేస్ క్యాంపు అరోదించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 21మందిని ఎంపిక చేయగా అందులో మన జిల్లాను 7 మంది విద్యార్థులు ఎంపిక కావడముతో కృసి చేసిన ఐఈఅర్పీలను అబినందించారు. అనంతరము జిల్లా ఐఈ సమన్వయ కర్త .జగన్‌మోహన్‌రెడ్డి నేటి వరకు జరిగిన ఎన్రోల్మెంట్ రిపోర్టును మండల అదికారులసలమా సూచనలు ప్రకారము ప్రత్యేక అవసరాల పిల్లల ఎన్రోల్మెంట్ డ్రైవ్ తో పాటు వారి విద్యాబివృద్ధికి ఐఈఅర్పిలు ప్రత్యేక శ్రర్ద తీసుకోవడము జరుగుతుందని తెలిపారు.

## ఏపీ ఎడ్‌సెట్‌లో సత్తా చాటిన గూళ్యం గ్రామ యువతి

**– 147వ ర్యాంక్‌తో మెరిసిన సన్నమ్మ గారి కవిత**



**హాలహర్వి, మే 26, ప్రభాతవార్త;** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంగళవారం విడుదలైన ఎడ్‌సెట్ ఫలితాల్లో మండలంలోని గూళ్యం గ్రామానికి చెందిన సన్నమ్మ గారి లింగ మల్లప్ప, నాగమ్మ దంపతుల కుమార్తె సన్నమ్మ గారి కవిత రాష్ట్ర స్థాయిలో 147వ ర్యాంకుతో సత్తా చాటింది. సాధారణ పేద కుటుంబం నుంచి వచ్చిన కవిత శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే నడపబడుతున్న శ్రీ పద్మావతి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో డిగ్రీ మూడో సంవత్సరం పూర్తి చేసుకుని పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంది. అన్ని పోటీ పరీక్షల్లో సత్తా చాటుతూ మంచి ర్యాంకులతో రాణిస్తూ మంచి విజయాలు సాధిస్తోంది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మా తండ్రి ఆశయ సాధనే నా ఆశయ సాధన అని, తన తండ్రి కోరికను నెరవేర్చడం కుమార్తెగా నా బాధ్యత అని తెలిపింది. ఎడ్‌సెట్‌లో రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకును సాధించిన కవితను శ్రీ పద్మావతి డిగ్రీ మరియు పీజీ కళాశాలల ప్రిన్సిపల్ డా.నారాయణమ్మ, పొలిటికల్ సైన్స్ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు, కళాశాల అధ్యాపకులు, గూళ్యం గ్రామస్తులు, స్నేహితులు అందరూ కవితకు అభినందనలు తెలిపారు.

## టీడీపీ మహాసభలకు భారీగా తరలిరండి

**కోడుమూరు,మే 26, ప్రభాతవార్త :** కోడుమూరు మండలంలో ఈ నెల 27, 28వ తేదీలల్లో రెండు రోజుల పాటు నిర్వహించే టీడీపీ మహానాడు కార్యక్రమాలకు ఆయా గ్రామాల నుంచి టీడీపీ శ్రేణులు భారీగా తరలి రావాలని మండల క్లస్టర్ కన్వీనర్ బి.ఎల్లప్ప నాయుడు కోరారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం, ప్యాలకుర్తి గ్రామాలల్లో మహానాడు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కోడుమూరులో జరిగే కార్యక్రమాలకు కోడుమూరుతో పాటు క్రిష్ణాపురం, వర్కూరు, పులకుర్తి, కల్లపారి, ముడుములగుర్తి గ్రామాలకు, ప్యాలకుర్తిలో జరిగే కార్యక్రమాలకు ప్యాలకుర్తితో పాటు, అమడగుంట్ల, అనుగొండ, గోరంట్ల, లద్దగిరి, వెంకటగిరి గ్రామాలకు చెందిన టీడీపీ శ్రేణులుకు వేదికలను సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్రమాలను రెండు రోజుల పాటు జరిగే కార్యక్రమాలకు తరలొచ్చే కార్యకర్తలకు భోజన వసతులను ఏర్పాటు చేశామన్నారు. కోడుమూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జు, కర్నూలు జిల్లా కెడిసిసి బ్యాంకు చైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి, కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరిల ఆదేశాల మేరకు రెండు రోజుల పాటు జరిగే మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేద్ధామని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభల కార్యక్రమాల ప్రసారాలను జూమ్ కెమారాల ద్వారా ప్రత్యక్ష ప్రసారాలు వీక్షించేలా ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. మొదటి సారిగా కోడుమూరులో జరిగే మహానాడు కార్యక్రమాలను విజయవంతం చేసుకునేందుకు అందరీ భాద్యతగా గుర్తించి కారక్రమాలను దిగ్విజయం చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు.

## రాష్ట్రస్థాయి యువజన సమ్మేళాన్ని జయప్రదం చేయండి



**నందికొట్కూరు, మే 26, ప్రభాతవార్త :** కోటప్పకొండలో జూన్ 1నుంచి 5వరకు జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్రస్థాయి యువజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షులు కొంగర శ్రీనువాసులు పిలుపు నిచ్చారు. మంగళవారం పట్టణంలోని వైష్ణవి కళాశాలలో సమ్మేళనకు సంభంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతు రాష్టవం నలుమూలల నుండి సుమారు 600 మంది యువజనులతో ఈ శిక్షణా తరగతులు కోటప్పకొండలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ శిక్షణా తరగతులు యువతలో రాజకీయ అవగాహన, సామాజిక భాధ్యత, శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ముఖ్య వేదికగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇందులో సీనీ ప్రముఖులు, మేధావులు,, రాజకీయ విశ్లేషకులు, ప్రముఖ విద్యావేత్తలు, సామాజి5క విఏత్తలు పాల్గొని యువతకు మార్గనిర్దేశం చేయనున్నారని ఆయన తెలిపారు. అదనంగా గ్రూప్ డి4స్కషన్లు, వర్క్‌షాపులు,సాంస్కృతిక కార్యక్రమాలు,ఉద్యమ అనుభవాలువంటి కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. తాలుకా నాయకులు శేషన్న, అనిల్, ఆనంద్‌రాజ్, సుబ్బన్న, చక్రవర్తి, రాంబాబు పాల్గొన్నారు.

## వసతిగృహాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**– అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ; హెచ్‌డబ్ల్యూఓ నాగమద్దయ్య**



**ఆదోనిలీగల్, మే 26, ప్రభాతవార్త;** పట్టణంలోని ఎమ్మిగనూరు సర్కిల్‌లో (కొత్త బస్టాండు) ఉన్న ఎస్సీ నంబర్-1 బాలుర వసతిగృహం, ఎస్సీ నంబర్-2, ఎస్సీ కళాశాల వసతిగృహాల్లో ప్రవేశానికి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హెచ్‌డబ్ల్యూఓ నాగమద్దయ్య తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ నం.1 హాస్టల్‌లో 6 నుంచి 9వ తరగతి వరకు, ఎస్సీ నం.2 హాస్టల్‌లో ఇంటర్ నుంచి డిగ్రీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. సంబంధిత వసతిగృహాల్లో విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ధ్రువపత్రాలైన విద్యార్ి థ యొక్క ఆధార్‌కార్డ్, తల్లిదండ్రుల ఆధార్ కార్డు, టీసీ, క్యాస్ట్, ఇన్‌కమ్, బ్యాంకు అకౌంట్ పాస్ బుక్ జిరాక్ ్స, విద్యార్థి మూడు ఫోటోలు, రేషన్‌కార్డు జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలన్నారు.

## గుండెపోటుతో ఉపాధికూలి మృతి



**పగిడ్యాల, మే 26, ప్రభాతివార్త :** నంద్యాల జిల్లా పగిడ్యాల గ్రామ శివారులోని శివాలయం సమీపంలో కేసి కెనాల్ వద్ద మంగళవారం ఉదయం విషాదం చోటుచేసుకుంది. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు చేస్తున్న పెరుమాళ్ళ ప్రదీప్ కుమార్ (34) అనే ఉపాధికూలిఅకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందారు. పనిచేస్తున్న స్థలంలో కుప్పకూలి పడిపోవడంతో ఆటోలో భౌతికకాయాన్ని ఇంటికి తరలించారు. ప్రదీప్‌కుమార్ అకాలమరణంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. మృతి చెందిన సమాచారం తెలియడంతో వైకాపా యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంటు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి తండ్రి డాక్టర్ బైరెడ్డి మల్లికార్జునరెడ్డి మాజీ జెడ్పీటిసి, వైకాపా మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి , పగిడ్యాల సింగిల్‌విండో ప్రసిడెంట్ బొగ్గుల దామోదరెడ్డి, మాజీ సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, వైకాపా యువనాయకులు ఎక్కలదేవి చంద్రమౌళి ప్రదీప్‌కుమార్, భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసినివాళ్ళు అర్పిచారు. మృతుడి కుటుంబసభ్యులకు తమ ప్రగాడసానుభూతి తెలిపారు. ఏపిఓ మద్దిలేటి , ఎంపిడిఓ కార్యాలయం ఏఓ నాగేంద్రకుమార్ ప్రదీప్‌కుమార్ కుటుంబసభ్యులను ఓదార్చి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థికసహాయం అందజేస్తామనీ మృతుడి కుటుంబసభ్యులకు తెలిపారు. **ప్రదీప్‌కుమార్ కుటుంబసభ్యులకు ఆర్థికసహాయం :** ఎక్కలదేవి చంద్రమౌళి రూ. 5వేలు, సింగిల్‌విండో ప్రసిడెంటు బొగ్గుల దామోదరెడ్డి రూ. 2వేలు, బద్దుల మురళీధర్ రూ.2వేలు, పిఎస్ఆర్ బారత్ గ్యాస్‌ఏజెన్సీలో పనిచేస్తున్న సిబ్బంది రూ. 5వేలు ఆర్థికసహాయం అందజేశారు.

## మహానాడును జయప్రదం చేయాలి



**పగిడ్యాల, మే 26, ప్రభాతవార్త :** మహానాడు 2026 ప్రథమంగా పసుపు పండుగ రాష్ట్రవ్యాప్తంగా 1848 క్లస్టర్ల ద్వారా మహానాడు నిర్వాహణ డిజిటల్ వేదికగా ప్రతి కార్యకర్తకు చేరువగా డిజిటల్ మహానాడు నంద్యాల జిల్లా మండల కేంద్రమైన పగిడ్యాల క్లస్టర్ పరిధిలో 27, 28 తేదీలలో మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమంలో అందరు పాల్గొని జయప్రదం చేయాలనీ మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరెడ్డి అన్నారు. స్థానిక టిడిపి సీనియర్ నాయకులు పుల్యాల రాజశేఖరెడ్డి స్వగృహంలో మంగళవారం మధ్యాహ్నం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర ్భంగా మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరెడ్డి, పగిడ్యాల క్లస్టర్-1 ఇన్‌చార్జ్ పుల్యాల శ్రీనివాసరెడ్డి (వాసురెడ్డి) భూతు క్లస్టర్ ఇన్‌చార్జ్ పగిడ్యాల సింగిల్ విండో అధ్యక్షుడు బొగ్గుల దామోదరెడ్డి, భూతు ఇన్‌చార్జ్ గంగిరెడ్డిగారి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య ఆదేశాలమేరకు కార్యక్రమం చేపట్టామన్నారు. 27వతేదీ తెలుగుదేశం పార్టీ జెండా అవిష్కరణ, 28వ తేదీతెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కీ.శే.నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళ్ళుఅర్పించిన అనంతరం, 20అంశాలపై తీర్మాణం చేయడ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి కుటుంబ సాధికార రథసారదులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, భూతు కన్వీనర్లు, గ్రామ కమిటీలు, అందరు పాల్గొన విజయవంతం చేయాలనీ కోరారు. విలేకరుల సమావేశం అనంతరం మహానాడు వేదిక నిర్మాణం పనులను వారు పరిశీలించారు.

## దళిత క్రైస్తవుల హక్కులను ప్రభుత్వం కాపాడాలి



**గోనెగండ్ల, మే 26, ప్రభాతవార్త :** ఎసీ ్స కుల ధ్రువపత్రాల పేరుతో దళిత క్రైస్తవుల హక్కులు హరించే చర్యలను ప్రభుత్వం అడ్డుకోవాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కరుణాకర్, దైవ సేవకులు ప్రసంగి, ప్రసన్న, మోతీ కోరారు. మంగళవారం దళిత క్రైస్తవులు ర్యాలీగా తహశీల్ధార్ కార్యాలయంకు వెళ్లారు. అక్కడ అరగంట పాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ కుల దృవపత్ర రద్దు చేయడం దారుణం అన్నారు. ఇదీ రాజ్యాంగ స్పూర్తికి, సామాజిక న్యాయంకు విరుద్ధమైన చర్య అని వారన్నారు. దళిత పాస్టర్‌లకు ఎసీ ్స కుల దృవ పత్రాలు రద్దు చేయాలని హైకోర్టులో కేసులు వేయడం అన్యాయం అన్నారు. కులవివక్షత, అవమానాలు, దాడులు, అత్యాచారాలు, హత్యలు, సామాజిక బహిస్కరణ, నేటికి జరుగుతున్నాయని అలాంటి పరస్థితులలో ఎస్సీ కులదృవ పత్రం రద్దు చేయడం పట్ల ప్రభుత్వం మరోసారి అలోచించాలని కోరారు. ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకోక పోతే కేవీపీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.అనంతరం రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో కేవవీపీఎస్ నాయకులు రంగస్వామి, శంకర్, ఈశ్వర్, లచ్చన్న, లక్ష్మన్న, నల్లన్న, సురేష్, థామస్, బతకన్న, రాజు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించాలి



**గోనెగండ్ల, మే 26, ప్రభాతవార్త :** గ్రామాలలో సచివాలయ సిబ ్బంది ప్రజా సమస్యలను వాయిద పద్దతి లేకుండా ఎప ్పటి కప్పుడు పరిష్కరించాలని స్వర్ణగ్రామం,స్వర్ణ వార్డు జిల్లా అధికారి భాస్కర్ నాయుడు కోరారు.మంగళవారం గోనెగండ్ల ఎంపీడీవో కార్యాలయంలో అదికారులతో సమావేశం ఏర్పాటుచేశారు. మండలంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి.అందులోను ఎన్నిసచివాలయాలు ఉన్నాయి.సిబ్బంది సక్రమంగా విధులు నిర్వ హిస్తున్నా అని ఎంపీడీవో మణిమంజరి అడిగి తెలుసుకున్నారు.గ్రామాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయాల పనితీరు పట్ల ప్రజలలో ఎలాంటి అభిప్రాయాలు ఉన్నాయని తెలుసుకున్నారు.మంగళవారం మండలంలోని సచివాలయాలో ఎంత సిబ్బంది విదులకు ఎంతమంది హజరయ్యారని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంకు వచ్చే ప్రజలతో మంచిగా ఉండాలని వారు అడిగిన ప్రశ్నలకు సమాదానం ఇచ్చి పంపాలన్నారు.గ్రామాలలో స్వర్ణగ్రామాలు,స్వర్ణవార్డులను గురించి సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన,సిబ్బంది సచివాలయ సిబ్బంది,పలు గ్రామాల వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## గోనెగండ్ల ఎస్సీ బాలుర హస్టల్ కోసం భవనం పరిశీలించిన అధికారులు



**గోనెగండ్ల, మే 26, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలో నూతనంగా ఎసీ ్స హస్టల్ ఏర్పాటు చేసేందుకు గాను భవనంను ఏఎస్‌డబ్లువో లీల,ఎంపీడీవో మణిమంజరి పరిశీలించారు.గత కొన్ని రోజుల క్రితం మండల కేంద్రమైన గోనెగండ్లలో ఎస్సీ బాలుర హస్టల్ ఏర్పాటు చేయాలని పలు విద్యార్థి సంఘాలు,బీస్సీపీ ఉన్నతాధికారులను కోరడం జరిగింది.గతంలో గోనెగండ ్లలో ఎస్సీ హస్టల్ ఉన్నది అయితే కొన్ని అనివార్యకరణాల వల్ల రద్దు చేశారని దీంతో పేద విద్యార్థులు విద్యకు దూరమైపోయారని ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లారు.అందుకు స్ప ందించిన జిల్లా అధికారులు మంగళవారం ఏఎస్‌డబ్లువో లీలను గోనెగండ్లలో గతంలో హస్టల్ ఏర్పాటు చేసిన భవనంను పరిశీలించి నివేధిక తయారు చేసి కలెక్టర్‌కు పంపమని ఆదేశించడంతో ఏఎస్‌డబ్లువో లీల,ఎంపీడీవో మణిమంజరితో కలసి భవన ం పరిశీలించారు.లీల మాట్లాడుతూ నివేధికను తయారు చేసి ఉన్నతాదికారు లకు పంపనున్నట్లు తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన సిబ్బంది పాల్గొన్నారు.

## మినీ మహానాడును విజయవంతం చేయాలి


**– తెదేపా నాయకులు**




**రుద్రవరం, మే 26, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అదేశాల మేరకు మండల కేంద్రం రుద్రవరంలోని అమ్మవారిశాలలో 27, 28 తేదిల్లో నిర్వహించే మినీ మహానాడు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు టీడీపీ నేతలు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈసందర్భంగా మంగళవారం టీడీపీ మండల నాయకులు ఎల్వీ రంగనాయకులు శెట్టి మాట్లాడుతూ ఈ మినీ మహానడు కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈమహానాడును విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిసంవత ్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసే మహానాడు కార్యక్రమం తెదేపా నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు భరోసా నిచ్చే కార్యక్రమం అన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు అల్లాడి చంద్రశేఖర్ యాదవ్, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ టీడీపీ ప్రధాన కార్యదర్శి కొమ్ములపాటి రాజరావు, స్వామిదాసు, బోయ దస్తగిరి, టైలర్ వెంకటసుబ ్బయ్య, బూత్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్‌ను కలిసిన కోసిగి దళితులు..

**: కోసిగిలో డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన..**



**కోసిగి, మే 26, ప్రభాతవార్త :** కోసిగిలో ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు సంబంధించి మంగళవారం రాష్ట్ర ఎస్సీ కమీషన్ చైర్మన్ సామేల్ జవహర్‌ను కోసిగి దళిత నేతలు విజయవాడలోని ఆయన స్వగృహం నందు కలిసారు..కోసిగిలో అంబేద్కర్ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ భారీ విగ్రహ ప్రతిష్ఠాపనకు విగ్రహం ప్రారంభించడానికి విశిష్ట అతిథులుగా జవహర్‌ను ఆహ్వానించారు..ఈ సందర్భంగా కోసిగి నుండి దళిత నేతలు ఆదోని ఎస్సీ నాయకులు మదిరి వీరేష్, కోసిగి నుండి విజయ్‌కుమార్, రాజేష్, శ్రీరాములు, లక్ష్మన్న, అంజి, నాగరాజు, చిన్న నరసింహులు, రాజు తదితరులు విజయవాడకు వెళ్లి బాబా సాహెబ్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించాల్సిందిగా ఎస్సీ కమీషన్ చైర్మన్‌ను కోరారు.. దీంతో ఆయన సానుకూలంగా స్పందించారు.. వీరి ఆహ్వానం మేరకు జూన్ నెల 4వ తేదిన కోసిగికి వచ్చి అంబేద్కర్ నూతన విగ్రహ ప్రారంభోత్సవంలో పాల్గొననున్నట్లు జవహర్ అంగీకరించినట్లు దళితనేతలు తెలిపారు.. అలాగే ఎస్సీ కమీషన్ సభ్యులను కూడా ప్రారంభోత్సవానికి ఆహ్వానించినట్లు తెలిపారు.. కాగా ఈ ప్రారంభోత్సవానికి సంబందించి అన్ని ఏర్పాట్లు చేయబోవాలని సూచించారు.. దీంతో ఎన్నోఏళ్లుగా దళితులు నిరీక్షిస్తున్న అంబేద్కర్ విగ్రహ ప్రారంభానికి సిద్ధం కావడంతో గ్రామంలో దళితులు ఆనందించారు..

## ఉద్యాన పథకాలను వినియోగించుకోవాలి

**– జిల్లా ఉద్యానశాఖ అధికారి రాజకృష్ణారెడ్డి**



**దేవనకొండ, మే 26, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందించే ఉద్యాన పథకాలను అర్హులైన రైతులు వినియోగించుకోవాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి రాజకృష్ణారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని కప్పట్రాళ్ల, కరివేముల, మాచాపురం, నెల్లిబండ గ్రామాల్లోని ఉద్యాన పంటలు వేసిన రైతులతో ఆయన మాట్లాడారు. వారి పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. వీటితో పాటు పాంపండ్ 20x20x3 మీటర్లు తవ్వకుని 500 మైక్రాన్స్ తార్పాలిన్ షీట్ వేసుకుంటే రూ.90 వేలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని యొక్క మొత్తం రూ.1.80 లక్షలు అవుతుందని, వీటికి 50 శాతం సబ్సిడీ వర్తిస్తుందన్నారు. మూడు స ంవత్సరాలు పైబడిన తోటలకు ప్యాక్‌హౌస్ ఇవ్వడం జరుగుతుందని, దీని యొక్క మొత్తం ధర రూ.4.60 లక్షలు అవుతుందని, దీనికి ప్రభుత్వం ద్వారా రూ.2 లక్షలు సబ్సిడీ రూపంలో డీబీటీ ద్వారా రైతు ఖాతాలో జమ అవుతుందన్నారు. వీటితోపాటు కొత్తగా పండ్ల తోటలు నాటుకునే వారు రైతుసేవా కేంద్ర సిబ్బందిని కలిసి వారి యొక్క సూచనల మేరకు సర్టిఫైడ్ నర్సరీలోని మొక్కలు తెచ్చుకోవాలని తెలియజేశారు. ఉల్లి పంటను వేసే రైతులు సీడ్ డీలర్ ద్వారా వేయడం వల్ల సరైన మోతాదులో వరుస క్రమంలో విత్తనం బడే మలక శాతం బాగా ఉంటుందన్నారు. ఎద్దుల ద్వారా ఉల్లి విత్తనం తత్తే యంత్రం రూ.25 వేలు వదుతుందని, వీటికి రూ.12,500 సబ్సిడీ వస్తుందన్నారు. ఉద్యాన విస్తరణాధికారి నాగ సునీల్‌కుమార్, రైతు సేవా కేంద్ర సిబ్బంది నాగన్న, ఏపీఎంఐపీ సిబ్బంది రంగస్వామి, రైతులు పాల్గొన్నారు.

## నగరపాలక హెల్ప్‌లైన్‌తో వేగవంతమైన సేవలు

**– కొత్త హెల్ప్‌లైన్ నం. ప్రారంభించిన కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు మున్సిపల్, మే 26, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ సేవలు ప్రజలకు సులువుగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. ప్రజలు కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా ఉపశమనం కలిగేలా పలు రకాల సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈనేపథ్యంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబరును మంగళవారం నగరపాలక కార్యాలయంలోని హెల్ప్‌డెస్క్‌లో ప్రారంభించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర ప్రజలు పారిశుద్ధ్యం, విద్యుత్ దీపాల మరమ్మత్తులు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మత్తులు వంటి ప్రాథమిక సేవలకు సంబంధించిన ఫిర్యాదులను సమస్యలను సులభంగా తెలియజేసేందుకు ప్రత్యేక టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుల కోసం 18004259766 నంబరుకు కాల్‌చేయవచ్చని వాట్సాప్ ద్వారా ఫిర్యాదులు పంపాలనుకునేవారు 7422992299 నంబరును సం ప్రదించాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రత్యేక హెల్ ప్‌డెస్క్ గది ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అలాగే ప్రజల సౌకర్యార్థం కూర్చొనే ఏర్పాట్లు, తాగునీటి సదుపాయం, ఎండ నుండి రక్షణ కోసం గ్రీన్ షెడ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. హెల్ప్‌డెస్కులో పనిచేసే సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కమిషనర్ ఆదేశించారు. వాట్సాప్ సందేశాల ద్వారా ఫిర్యాదులను సమయపాలనతో పరిష్కరించాలని సూచించారు. సమస్య అందిన వెంటనే సంబంధిత అధికారులకు, విభాగాధిపతులకు సమాచారం అందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచనలు చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, మేనేజర్, ఆర్వో జునైద్, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్యాధికారి డా.ఎం రఘు, ఎంఈ గిరిరాజ్, సూపరింటెండెంట్లు రామకృష్ణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.


## అక్షరాశ్యత లక్ష్య సాదనలో అధికారులు సమన్వయంతో పని చేయాలి




**నంద్యాల, మే 26, ప్రభాతవార్తప్రతినిధి :** జిల్లాలో ప్రజలకు అందించే సేవల్లో పారదర్శకత మర్యాద పూర్వక వ్యవహారము మరియు పనితీరు. మెరుగుదలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టరు రాజకుమారి సూచించారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని మానవ వనరుల అభివృద్ధి కేంద్రములో మున్సిపల్ కమిషనర్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు డిలోడిలు యస్‌జియస్‌డబ్ల్యు మండల అధికారులతో సమావేశము నిర్వహించారు. ఈసందర్భముగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించే స్థాయిలో బాధ్యతాయుత వ్యవహారము కొనసాగించాలని ముఖ్యంగా స్వర్ణగ్రామ స్వర్ణవార్డు కేంద్రాల్లో సిబ్బంది పనితీరుపై ప్రజలు అభిప్రాయాలను క్రమము తప్పకుండా సేకరించాలని ఆదేశించారు. కార్యాలయ సమయాల్లో సిబ్బంది అందుబాటులో ఉండడము ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడం అదనపు వసూళ్లకు తావు లేకుండా సేవలు అందించడమే వంటి అంశాలపై ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించాలని కలెక్టరు పేర్కొన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు తప్పనిసరిగా కౌశల్య పరీక్ష పూర్తి చేయాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆర్టీజియస్ స్థాయిలో పనితీరును నేరుగా పర్యవేక్షిస్తున్నందున ప్రతి అధికారి బాధ్యతాయుతముగా వ్యవహరించాలని సూచించారు. సెక్రెటేరియట్ సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను ఖచ్చితంగా అమలు చేయాలని ప్రజలకు అందించే సేవలను వాట్సాప్ యాప్ ద్వారా నిర్వహించడము ద్వారా ప్రజల విశ్వాసము పెరుగుతుందని కలెక్టరు తెలిపారు. గ్రామ స్థాయి నుండి అన్ని ఫైళ్లను ఈ ఆఫీసు విదానంలోనే పంపించాలని మాన్యువల్ విదానాలను పూర్తిగా నివారించాలని స్పష్టము చేశారు. అధికారుల పనితీరు ఓటిటియస్ ద్వారా అవమాన వేస్తున్నామని హాజరు ఈ ఆఫీసు వినియోగిస్తున్న కర్యలైగా కోర్సుల తదితర అంశాల ఆదారముగా ర్యాంకులు నిర్ణయించబడతాయని కలెక్టరు పేర్కొన్నారు. జిల్లాను వనితీరు పరంగా అగ్రస్తానములో నిలపడానికి ప్రతిశాఖ సమన్వయముతో పని చేయాలని ఆదేశించారు. ప్రజాభిప్రాయంలో చిన్న స్థాయి మెరుగుల సాధించడమే పెద్ద సవాల్ అంటుందని అయినప్పటికి జిల్లాను టాప్ 5లో నిలబెట్టె లక్ష్యంతో అధికారులు కృషి చేయాలని కలెక్టరు పేర్కొన్నారు.

## స్వచ్ఛతలో భాగస్వాములవుదాం..!

**– నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు మున్సిపల్, మే 26, ప్రభాతవార్త:** ఆపరేషన్ క్లీన్ స్వీప్‌లో భాగంగా నగరవ్యాప్తంగా చేపడుతున్న స్వచ్ఛత కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక జమ్మిచెట్టు వద్ద ఉన్న ఈద్గా వద్ద ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ సోదరులతో కలిసి కమిషనర్ స్వచ్ఛత పనులు చేపట్టారు. అనంతరం స్వచ్ఛత ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర స్వచ్ఛతకు ప్రతిజ్ఞకు కృషిచేయాలన్నారు. రహదారుల నిర్మాణం నుంచి మురుగుకాల్వల శుభ్రత వరకు నగరపాలక ఆరోగ్యవిభాగం ఆధ్వర్యంలో నిత్యం స్వచ్ఛత కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. వచ్చే నెల రోజుల పాటు ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి నగర స్వచ్ఛతకు వారి సహకారం తీసుకుంటామన్నారు. **బక్రీద్ పండుగకు ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు:** ఈనెల 28న బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఈద్గాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నట్లు కమిషనర్ తెలిపారు. పారిశుద్ధ్య పనులు ఇప్పటికే ప్రారంభించామని తాగునీరు తదితర వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రజారోగ్యాధికారి డా.ఎం రఘు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు ఆర్ రాజు, పుశేన్, నాగేశ్వర్‌రావు, అనిల్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

04 page 27_04 page 27.qxd 26-05-2026 PM 10:48 Page 1



# పారదర్శకంగా.. రేషన్ సరుకుల పంపిణీ

**: అక్రమాలకు తావులేకుండా కఠిన చర్యలు**
**: దివ్యాంగులు, వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్**
**: గ్యాస్ సిలిండర్లపై అదనపు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు**



**కర్నూలు, మే 26, ప్రభాతవార్త :**
జిల్లాలో చౌక ధరల దుకాణాల ద్వారా కార్డుదారులందరికీ రేషన్ సరుకులు నాణ్యంగా, సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ సమావేశంలో రేషన్ బియ్యం పంపిణీ, ఈపోస్ యంత్రాల పనితీరు, ఎఫ్‌పీ దుకాణాల నిర్వహణ, అక్రమ రవాణా నివారణ చర్యలు, అర్హులందరికీ సరుకుల పంపిణీ, దీపం పథకం అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్డుదారులందరికీ సకాలంలో నాణ్యమైన సరుకులు అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు. సరుకులు సమయానికి అందుతున్నాయా, నాణ్యత ఎలా ఉంది, ఎవరైనా డబ్బులు వసూలు చేస్తున్నారా వంటి అంశాలపై ప్రజల నుంచి నిరంతరం అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సరుకులు సక్రమంగా, సమయానికి అందడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేసిన కలెక్టర్, ఎవరూ అదనపు డబ్బులు వసూలు చేయరాదని హెచ్చరించారు. ఎక్కడైనా అక్రమాలు జరిగితే ప్రజలు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి నెల 1వ తేదీ నుంచి 10 లేదా 12వ తేదీలోపు రేషన్ పంపిణీ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా దివ్యాంగులు, వృద్ధులకు ప్రతి నెల 25వ తేదీ నుంచి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ సరుకులు అందిస్తున్నట్లు తెలిపారు. దీపం పథకం అమలులో భాగంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ విషయంలో కూడా ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా ఆదోని డివిజన్ పరిధిలో ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని తెలిపారు. ఉచితంగా ఇవ్వాల్సిన సిలిండర్లపై కొంతమంది డీలర్లు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించినట్లు వెల్లడించారు. జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ విజిలెన్స్ కమిటీ సభ్యులు రెండు ముఖ్య అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. అర్హులైన కార్డుదారులకు నిత్యావసర సరుకులు సమయానికి, పూర్తి స్థాయిలో అందుతున్నాయో లేదో పర్యవేక్షించాలని, ప్రజలకు పంపిణీ చేయాల్సిన సరుకులు అక్రమ మళ్లింపుకు గురికాకుండా చూడాలని తెలిపారు. ఆదోని, పత్తికొండ ప్రాంతాల్లో అక్రమ రవాణాపై మీడియాలో వచ్చిన కథనాల నేపథ్యంలో ప్రత్యేక బృందాలతో సమగ్ర విచారణ కొనసాగిస్తున్నామని తెలిపారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేయాలి

**: మినీ మహానాడు తెలుగు తమ్ములకు జోష్ నింపిన ఎమ్మెల్యే కోట్ల**



**డోన్ మే 26 ప్రభాతవార్త :**
తెలుగు తమ్ముళ్లకు తనదైన స్టైల్ లో సంభాషిస్తూ తమ్ములకు ఆకర్షించే విధంగా జోష్ నింపిన ఎమ్మెల్యే అందులో భాగంగా మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మహానాడు మహా పండుగ తెలుగు తమ్ములు జరుపుకున్నారు ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి తెలుగు తమ్ములను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్లస్టర్ల ఇన్చార్జిలు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మహానాడు కార్యక్రమంలో చాలా సంతోషకరమని ప్రతి ఒక్కరికి న్యాయం జరగాలి అంటే అది కూటమి ప్రభుత్వానికి సాధ్యమవుతుందని తెలిపారు మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాకుండా తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు ప్రతి కార్యకర్త బాధ్యతగా తీసుకొని ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని సూచించారు అదేవిధంగా గ్రామస్థాయి నుంచి నియోజకవర్గస్థాయి వరకు ప్రతి నాయకుడు సమన్వయంతో పనిచేసి మహానాడులో చారిత్రాత్మక విజయం గా నిలపాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు భరోసా ఇచ్చారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో క్లీన్ షిప్ చేయాలని ఉద్దేశంతో పనిచేయాలని కార్యకర్తలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి శాలివాహన రాష్ట్ర డైరెక్టర్ కుమ్మరి సుధాకర్ రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ వలసల రామకృష్ణ ఉపాధ్యక్షులు సలీంద్ర శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపీపీ శేషు పని గౌడు పట్టణ అధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్ మండల అధ్యక్షులు దశరథరామిరెడ్డి కోత్రికే పని రాజు కోత్రికే హరికిషన్ సింగిల్ విండో ప్రెసిడెంట్ చనుగొండ్ల శ్రీరాములు అలేబాదు పరమేష్ చంద్రపల్లి లక్ష్మీనారాయణ యాదవ్ మిద్ది పల్లె గోవిందు అబ్బిరెడ్డిపల్లి గోవిందు అబ్బిరెడ్డిపల్లె శ్రీనివాస్ గౌడ్ సీసం గుంతల మధు ధర్మారం సంజీవుడు గోసానీ పల్లి శ్రీరాములు పాల్గొన్నారు.

# టిడిపిలో చేరిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది

**: ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి**



**డోన్ మే 26 ప్రభాతవార్త :**
డోన్ నియోజకవర్గంలో టిడిపిలో చేరిన ప్రతి ఒక్కరికి కోట్ల కుటుంబం అండగా ఉంటూ అందరికీ న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు మంగళవారం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అబ్బిరెడ్డిపల్లె గ్రామం చెందిన దాదాపు 20 కుటుంబాలు మండల అధ్యక్షులు దశరథ్ రామ్ రెడ్డి గ్రామ నాయకుడు గోవిందు ఆధ్వర్యంలో వైసీపీని వదిలి టిడిపిలోకి చేరిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కోట్ల జై సూర్య ప్రకాష్ రెడ్డి అబ్జర్వర్ గోవర్ధన రెడ్డి లో పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో కలిసికట్టుగా ఉండండి అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి హామీ ఇచ్చారు అదేవిధంగా పార్టీ నమ్ముకున్న ప్రతి ఒక్కరికి సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా సవరణపై బి.ఎల్.ఎ. లకు దిశానిర్దేశం



**కర్నూలు అర్బన్ మే 26 ప్రభాతవార్త**
కర్నూలు నగరంలోని కె ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ (హ్యాంగ్ అవుట్)లో పాణ్యం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్‌ఎ)ల అవగాహనా సమావేశం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై ఈ సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర గ్రామాలు, వార్డుల స్థాయిలో అత్యంత కీలకమని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే నెల జూన్ 15 నుంచి జూలై 14 వరకు బి ఎల్ ఎ లు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రత్యేక శిక్షణ అందించినట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి ఓటర్ల జాబితా పారదర్శకంగా ఉండేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ పరిశీలకురాలు, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, పాణ్యం నియోజకవర్గ అబ్జర్వర్ గుండం సూర్యప్రకాశ్ రెడ్డితో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తుగ్గలిలో రైలు ఢీకొని రెండు ఎద్దులు మృతి

**తుగ్గలి, మే 26, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన తుగ్గలిలో మంగళవారం తెల్లవారుమున తుగ్గలి గ్రామానికి చెందిన బెస్త బంకు నాగన్న తన జత ఎద్దులకు లాలాలు కొట్టించడం కోసం వెళుతుండగా మార్గమధ్యంలో ఎద్దులు ఒకదానితో ఒకటి పోట్లాడుకుంటూ అదుపుతప్పి ప్రక్కనే ఉన్న రైల్వేట్రాక్‌పై వెళ్ళాయి. అదే సమయంలో ట్రాక్‌పై వేగంగా వస్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు ఎద్దులను ఢీ కొట్టడం అవి అక్కడికక్కడే మృతి చెందాయి. కళ్ళముందే తాము ప్రాణంగా పెంచుకున్న ఎద్దులు రక్తపు మడుగులో పడి మృతిచెందడంతో రైతు నాగన్న కుటుంబసభ్యులు భోరున విలపించారు. తన ఎద్దుల ఖరీదు దాదాపు రూ.1.50 లక్షలు నష్టం వాటిల్లినట్లుగా రైతు తెలిపారు. వ్యవసాయానికి అసరాగా ఉన్న ఎద్దులు చనిపోవడంతో ప్రభుత్వం స్పంధించి ఆదుకోవాలని వారు కోరారు.

# బక్రీద్ సందర్భంగా చెక్ పోస్ట్ తనిఖీ

**ఆరు చెక్ పోస్టులతో పోలీసుల కట్టుదిట్టమైన తనిఖీలు**



**ఆదోని క్రైమ్, మే 26 ప్రభాతవార్త :**
రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఆదోని పట్టణంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గోవుల రక్షణ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పట్టణ పరిధిలో ఆరు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రత్యేకంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలూరు-ఎమ్మిగనూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టులో సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వాహనాలను ఆపి పత్రాలు పరిశీలించడంతో పాటు అక్రమంగా గోవులను తరలిస్తున్నారా అనే దానిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు చేపట్టిందన్నారు. పట్టణంలోని కీలక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# నకిలీ విత్తనాల.. దందా..!

**- తుగ్గలి మండలంలో నకిలీ విత్తనాల దందా**
**- అనుమతులు లేవు..నాణ్యత సున్నా..దర్జాగ పాత పంటకే రంగుల మాయ**
**- లబోదిబోమంటున్న అన్నదాతలు**



**తుగ్గలి, మే 26, ప్రభాతవార్త:**
ఖరీఫ్ సీజన్ ముంగిట తుగ్గలి మండలంలో నకిలీ విత్తన మాఫియా కోరలు చాచింది. రైతుల అమాయకత్వాన్ని, అవసరాన్ని ఆసరాగా చేసుకొని కొందరు అక్రమ వ్యాపారాలు నకిలీ కంది విత్తనాలను మార్కెట్‌లోకి వదిలారు. బళ్ళారి కందులు అంటూ నమ్మబలికి నాసిరకం విత్తనాలను అంటగడుతూ లక్షల రూపాయలు వెనుకవేసుకుంటున్నారని ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు. ప్రభుత్వ అనుమతులు, లైసెన్స్‌లు, నాణ్యత ధృవపత్రాలు ఏవి లేకపోయిన ఈ దందా బహిరంగగానే సాగుతుండడం గమనార్హం. అక్రమ విక్రయాలకు అడ్డగా మారిన గ్రామాలు, మండలంలోని ప్రధాన రహదారుల ప్రక్కనే తాత్కాలిక గోదాములను ఏర్పాటు చేసి ఎటువంటి రికార్డులు లేకుండా ఈ నకిలీ విత్తనాల అమ్మకాలు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. మండలంలోని గిరిగెట్ల, మామిళ్ళకుంట, రాంపల్లి క్రాస్‌రోడ్, పెండేకల్లు, జొన్నగిరి గ్రామాలతో పాటు మరిన్ని గ్రామాలలో కొందరు దళారులు రైతులకు ఇవి వర్జినల్ బళ్ళారి కందులు,,,రికార్డుస్థాయి దిగుబడి గ్యారంటీ అంటూ మైండ్ గేమ్ ఆడుతు రైతులను బురిడి కొట్టిస్తున్నారని తెలిసింది. కొన్ని గ్రామాలలో నకిలీ విత్తనాలను భారీస్థాయిలో స్టాకు దింపినట్లు తెలుస్తోంది.

**పాత పంటకే కొత్త రంగు:** గత ఏడాది రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసిన పాత కంది గింజలనే ఈ అక్రమార్కులు ముడిసరుకులుగా వాడుతున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. పాత కందులను శుభ్రం చేసి ఆకర్షణీయమైన రసాయనిక రంగులు పూసి కొత్త విత్తనాలుగా భ్రమింపజేసి రంగురంగుల ప్యాకెట్లలో ప్యాక్ చేసి మార్కెట్లో పేరున్న ప్రసిద్ధ కంపెనీల స్టిక్కర్లను పోలీన నకిలీ లేబుళ్ళను సంచులపై అతికించి విక్రయిస్తున్నారని పలువురు రైతులు వాపోతున్నారు. ఈ సంచులపై కనీసం ఉత్పత్తి తేదీ, బ్యాచ్ నెంబరు, మొలకశాతం వంటి వివరాలు ఏవి ఉండడంలేదని తెలుస్తోంది. నాణ్యత లేని ఇటువంటి రంగు విత్తనాలు వాడితే మొలక శాతం పడిపోతుందని పంట ఎదుగుదల లోపించి రైతులు కోలుకోలేని విధంగా నష్టపోతారని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు. పైగా వీటివల్ల పొలాలలో కొత్తరకం తెగుళ్ళ వైరస్ వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందంటున్నారు.

**పెట్టుబడులు నీటిపాలు... రైతుల ఆత్మఘోష:**
ఏడాది పొడువున రెక్కలు ముక్కలు చేసుకొని వడ్డీలకు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెడుతున్న రైతులు తీరా నకిలీ విత్తనాలు కొని మోసపోతే రైతు కుటుంబాలు ఆత్మహత్యలు చేసుకోవడం మినహా మరో మార్గంలేదు అంటూ స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బళ్లారి విత్తనాల పేరిట జరుగుతున్న ఈ దోపిడీని అరికట్టి ఉన్నతాధికారులు తమ బ్రతుకులను కాపాడాలని కన్నీరు మున్నీరు అవుతున్నారు.

**వ్యవసాయశాఖ అధికారుల మైనం...వెనుక ఉన్న మతలబు ఏమిటీ,,?**
ఈ నకిలీ విత్తనాల విక్రయాలపై స్థానిక వ్యవసాయ శాఖ అధికారులకు నరనరాన సమాచారం ఉన్నప్పటికి ఇప్పటి వరకు ఎలాంటి తనిఖీలు చేపట్టక పోవడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితమై పేరుకే అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని అక్రమ విక్రయదారులపై చర్యలు తీసుకోవడంలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారని రైతు సంఘాల నాయకులు మండిపడుతున్నారు. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండే వైఖరి వెనుక అసలు కథ ఏంటో తేలాలని డిమాండ్ చేస్తున్నారు. తక్షణమే జిల్లాస్థాయి ఉన్నతాధికారుల ప్రత్యేక టాస్కఫోర్స్ బృందాలతో తక్షణమే తనిఖీలు చేపట్టి, అనుమతులు లేని విత్తన విక్రయాల కేంద్రాలను సీజ్ చేసి సీడ్ యాక్ట్ ప్రకారం నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. రైతులు ధృవీకరించిన (సర్టిఫైడ్) కంపెనీల విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసేలా ప్రతి కొనుగోలుకు పక్కా బిల్లు తీసుకునేలా అధికారులు గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలి, రైతులను నకిలీ విత్తనాల వల్ల నష్టపోకుండా చూడాలని రైతులు వాపోతున్నారు.

# ఆర్యవైశ్య హక్కుల కోసం పోరాటం చేస్తాం : మాజీ ఎంపీ టీజీ వెంకటేష్



**కర్నూలు విద్య, మే 26, ప్రభాతవార్త:**
ఆర్యవైశ్య హక్కుల కోసం పోరాటం చేస్తామని రాజ్యసభ మాజీ సభ్యుడు, ఆర్యవైశ్య మహాసభ చైర్మన్ టీజీ వెంకటేష్ అన్నారు. మంగళవారం కర్నూలులో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో పలు కీలక వ్యాఖ్యాలు చేశారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు సాధారణమేనని పేర్కొంటు పంచ్ ప్రభాకర్ ఆర్యవైశ్య కమ్యూనిటీపై తీవ్ర విమర్శలు చేశారని పేర్కొన్నారు. రాయలసీమలో మీసాలు తిప్పుకొని తిరిగిన నాయకులే మీసాలు దించుకొని తనవద్దకు వచ్చారని తాను వ్యాఖ్యానించానని అయితే దాన్ని రెడ్డి, కమ్యూనిటీని ఉద్దేశించి అన్నట్లు పంచ్ ప్రభాకర్ ప్రచారం చేయడం మూర్ఖత్వం అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి తన గురించి ఎంతో గొప్పగా మాటా ్లడారని అదేవిషయాలను తాను ప్రస్తావించానని తెలిపారు. పంచ్ ప్రభాకర్ వ్యాఖ్యాల వల్ల ఆయనకు మద్దతు ఇస్తున్న పార్టీలకు కొన్ని కులాలు దూరమయ్యాయని ఆరోపించారు. ధైర్యం వుంటే పంచ్ ప్రభాకర్ భారత్‌కు రావాలని సవాల్ విసిరారు. ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడితే సమాజం సహించదన్నారు. పంచ్ ప్రభాకర్‌పై క్రిమనల్ కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరంగా తమ కులానికి తగిన హక్కులు లేవని ఓసీలలో ఆర్యవైశ్యులు అత్యంత బలహీనవర్గమని పేర్కొన్నారు. ఇతకపై తాను హక్కుల కోసం హక్కుల పోరాట సమితి ద్వారా ఉద్యమం చేపడతామని వెల్లడించారు. పంచ్ ప్రభాకర్‌ను కటకటాల వెనక్కి పంపే వరకు ఆర్యవైశ్య సమాజం నిద్రపోదని హెచ్చరించారు. జిల్లాల వారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కులాల మధ్య చిచ్చుపెట్టెందుకు పంచ్ ప్రభాకర్ శకునిలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గత ప్రభుత్వ కాలంలో ఆర్యవైశ్యులపై దాడులు పెరిగాయని ఆరోపించిన ఆయన ఇటీవల కళ్యాణదుర్గం, అనంతపురం జిల్లాలో జరిగిన ఘటనలు ఉదాహరణగా ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య సమాజంపై దాడులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఓటర్ జాబితా పగడ్బందీగా తయారయ్యేలా కృషి చేయండి

**- బీఎల్‌ఏలకు పిలుపునిచ్చిన వైఎస్సార్సీపీ యువనేత జయమనోజ్‌రెడ్డి**



**ఆదోనిటౌన్, మే 26, ప్రభాతవార్త;**
ఓటర్ జాబితా పగడ్బందీగా తయారయ్యేలా కృషి చేయాలని వైఎస్సార్సీపీ బీఎల్‌ఏలకు వైఎస్సార్సీపీ యువనేత జయమనోజ్‌రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్, వైసీపీ సెంట్రల్ ఆఫీస్ శ్రీనివాస్‌రెడ్డి ఆదోని నియోజకవర్గ కో ఆర్డినేటర్ పురుషోత్తంరెడ్డిలు వైసీపీ పార్టీ బీఎల్‌ఏలతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా స్టేట్ సెంటర్ ఆఫీస్ కర్నూలు జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇప్పుడు ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా బీఎల్‌వోలు బీఎల్‌ఏలతో కలిసి ప్రతి వార్డులో నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాను తనిఖీ చేస్తూ డెత్, అనర్హుల ఓటర్లను గుర్తించాలన్నారు. ఎప్పటికప్పుడు బీఎల్‌వోలకు తెలియజేయాలన్నారు. అర్హులైన వారికి అన్యాయం జరగకుండా వారికి ఓటుహక్కును గుర్తించాలన్నారు. ఎన్నికల్లో విజయానికి ఓటర్లే కీలకమన్నారు. అర్హులను గుర్తించేందుకు బీఎల్‌ఏలు సిద్ధమవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ ఆదోని పార్టీ పట్టణాధ్యక్షులు బి.దేవా, మండలాధ్యక్షులు గురునాథ్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నల్లారెడ్డి, చలపతి, రామలింగేశ్వర యాదవ్, ఇర్ఫాన్‌బాషా, మూర్తి, ఇబ్రహీం, నాగరాజ్, గణేష్, వీరారెడ్డి, అనిల్, చంద్రశేఖంర, ఉచ్చీరప్ప, నాగకుప్పయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు-2026ను విజయవంతం చేద్దాం

**- మంత్రాలయం నియోజకవర్గ అబ్జర్వర్ కె.సి.హరి, టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి**



**మంత్రాలయం, మే 26, ప్రభాతవార్త;**
టీడీపీ పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న మహానాడు-2026 డిజిటల్/వర్చువల్ కార్యక్రమాలను మంత్రాలయం నియోజకవర్గంలో విజయవంతం చేయాలని మంత్రాలయం నియోజకవర్గ అబ్జర్వర్ కె.సి.హరి, టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రాలయం నియోజకవర్గ అబ్జర్వర్ కె.సి.హరి, టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి మాట్లాడారు. ప్రస్తుత ప్రపంచ యుద్ధ వాతావరణం మరియు ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈసారి మహానాడు-2026 కార్యక్రమాలను హైబ్రిడ్ విధానంలో, డిజిటల్ ఇండియా స్ఫూర్తితో ఆన్‌లైన్ వర్చువల్ రూపంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 27, 28వ తేదీల్లో మంగళగిరిలోని టీడీపీ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించే మహానాడు కార్యక్రమాలను నియోజకవర్గ పరిధిలోని అన్ని క్లస్టర్లలో ఎల్ఈడీ స్క్రీన్‌ల ద్వారా ప్రత్యక్ష ప్రసారం వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వీక్షించాలని వారు పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

**: 19 మందికి లబ్ధిదారులకు రూ.16 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్**



**పత్తికొండ మే 26 ప్రభావవార్త :**
నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తూ, కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీ కే.ఈ. శ్యామ్ కుమార్ తెలిపారు. పత్తికొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన సుమారు రూ.16 లక్షల విలువైన చెక్కులను మొత్తం 19 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైలు ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి



**వెల్దుర్తి, మే 26, ప్రభాతవార్త :**
స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో కర్నూలు వైపు మంగళవారం తెల్లవారుజామున రైలు పట్టాలు దాటుతున్న సమయంలో రైలు ఢీకొన్న ప్రమాదంలో కొండేటి భాస్కర్ నాయుడు (55)అనే వ్యక్తి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. వెల్దుర్తి, కర్నూలు రైల్వే స్టేషన్ల స్టేషన్ మాస్టర్ల సమాచారం మేరకు కర్నూల్ రైల్వే ఏఎస్ఐ మురళి, హెడ్ కానిస్టేబుల్ మాధవస్వామి ప్రమాద సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. వారు తెలిపిన వివరాల మేరకు వెల్దుర్తి మండలంలోని నార్లాపురం గ్రామంలో నివాసం ఉంటున్న భాస్కర్ నాయుడు వెల్దుర్తి పట్టణంలో శ్రీనివాస ఆటోమొబైల్స్ దుకాణం నడుపుతూ, సోదరులతో కలిసి రైతుల వద్ద నుంచి పండించిన ధాన్యాలను కొనుగోలు చేస్తూ జీవనం సాగించేవాడు. ప్రతిరోజు వేకువ జామున లేచి వాకింగ్ చేసుకుంటూ వెల్దుర్తికి చేరుకునేవాడని, రోజువారి లాగే కాలినడకన బయలుదేరి రైలు పట్టాలు దాటుతున్న సమయంలో బెంగళూరు యశ్వంతపూర్ రైలు ఢీకొన్న ప్రమాదంలో ఇతను మరణించాడు. ఇటీవలే ఇతనికి మానసిక స్థితి సరిగ్గా లేదన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. జిల్లా టిడిపి నాయకులు సుబ్బరాయుడు, సోదరులు రామాంజనేయులు తో పాటు పలువురు పట్టణ ప్రముఖులు భాస్కర్ నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇతనికి భార్య, కుమారుడు ఉన్నారు.

# జిల్లాలో వైకాపా అంతర్గత విభేదాలు బహిర్గతం

**; ఆడియో సంభాషణలో నాయకత్వంపై తీవ్ర విమర్శలు**

**కర్నూలు అర్బన్, మే 26 ప్రభాతవార్త :**
జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ ఆడియో సంభాషణలో జిల్లా స్థాయి నాయకత్వంపై తీవ్ర విమర్శలు వ్యక్తమైనట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆడియోలో మాజీ ప్రజాప్రతినిధి అహ్మద్ అలీ ఖాన్, గట్టు తిలక్‌తో మాట్లాడినట్లు ఆడియోలు బయటికి వచ్చాయి. ప్రధానంగా బాలుని మొహం చూడలేకపోతున్నానని అహమద్ అలీ ఖాన్ తన నిరాశను వ్యక్తం చేసిన మాటలు వినిపిస్తున్నాయి. ఈ సంభాషణలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి వ్యవహార శైలి, పార్టీ లోపలి వ్యవహారాలు, పదవుల పంపకం, కార్యకర్తల పట్ల వైఖరి వంటి అంశాలపై అసంతృప్తి వ్యక్తమైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ముఖ్యంగా ఎస్వీ మోహన్ రెడ్డికి వేరే పార్టీలపై వ్యతిరేకం లేకున్న, రాబోయే ఎన్నికల్లో కర్నూలు ఎమ్మెల్యే టికెట్ మైనార్టీ వర్గానికి వెళ్లే అవకాశాల నేపథ్యంలో తన రాజకీయ ఉనికిని కాపాడుకోవాలనే ఉద్దేశంతోనే ఎస్వీ మోహన్ రెడ్డి కొన్ని అంశాలను పెద్దది చేస్తున్నారని ఆడియోలో ప్రస్తావించినట్లు సమాచారం. ఇటీవల గట్టు తిలక్ వ్యవహారం, సతీష్ మరణానికి సంబంధించిన వివాదం, అలాగే యువజన నాయకుడు, సిటీ ప్రెసిడెంట్ బాలు వ్యవహారాన్ని కూడా అవసరానికి మించి ప్రాధాన్యం ఇస్తూ పార్టీ అధిష్టానం దృష్టిలో ఉండేందుకు ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్యానించినట్లు వినిపిస్తోంది. అలాగే, పార్టీ సమావేశాలకు జనసమీకరణ విషయంలో కూడా అసంతృప్తి వ్యక్తమైనట్లు తెలుస్తోంది. "ప్రెస్‌మీట్‌లకు తాను జనాలను పిలవకపోవడం ఎక్కువగా సిద్ధార్థ్ రెడ్డి వర్గం నుంచే కార్యకర్తలను పంపిస్తున్నాం. మోహన్ రెడ్డి వర్గానికి అంతగా బలం లేద"ని సంభాషణలో పేర్కొన్నట్లు సమాచారం. ఇంకా, ఎస్వీ మోహన్ రెడ్డికి సరైన రాజకీయ అవగాహన లేదని, కీలక అంశాలపై స్పష్టతతో మాట్లాడలేరని గట్టు తిలక్ విమర్శించినట్లు తెలుస్తోంది. పార్టీలో కష్టకాలంలో పనిచేసిన నాయకులు, కార్యకర్తలను పక్కనబెట్టి తన అనుచరులు, బంధువులకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపణలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా, ప్రస్తుతం ఈ ఆడియో సంభాషణ జిల్లా రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత నాయకుల నుంచి అధికారిక స్పందన రావాల్సి ఉంది.